



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 256 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 23 మే 2025 వెల : 5/-రూ॥


VOLUME :11 ISSUE : 256 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI 23 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



ఎడిటర్ వ్యూ

## పాక్ లో తిరగబడుతున్న జనం.. నీటి కోసం రోడ్డెక్కిన పౌరులు

పాక్ ప్రజలు తిరగబడుతున్నారు. సింధూ జలాలను భారత్ నిలిపివేయడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. చివరకు మంత్రి నివాసాన్నికూడా ప్రజలు తగులబెట్టే పరిస్థితికి వచ్చారు. ఆర్మీని కూడా చితక్కొడుతున్న పౌరుల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. సింధూ జలాల కోసం సింధూ ప్రావిన్స్ లో జనం తిరగబడుతున్నారు. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ తో భారత్ దాడులు నిర్వహించింది. ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టింది. వంద మంది వరకూ ఉగ్రవాదులను హతమార్చింది. అయినా పాక్ మాత్రం కవ్వింపు చర్యలకు దిగడంతో పాక్ సైనిక స్థావరాలు, ఎయిర్ బేస్ లపై కూడా దాడులకు దిగింది.

**సింధూ జలాలను...**

మరోకవైపు సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకుంది. సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ప్రభుత్వం రద్దు చేసుకుంది. జలాలను నిలిపివేసింది. సింధూనది భారత్, పాక్ లమ మధ్య విస్తరించి ఉంది. సింధూ నదితో పాటు దాని ఉప నదులు భారత్ మీదుగా పాక్ కు వెళ్లాల్సి ఉంటుంది. సాగునీటికి, తాగునీటికి పాక్ ప్రజలు ప్రధానంగా సింధూ ప్రావిన్స్ లో ఉన్న ప్రజలు ఉపయోగించుకుంటారు. 1960 సెప్టంబరు 19వ తేదీన అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నాటి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ల మధ్య ఒప్పందం కుదిరింది. సింధూ జలాలను నిలిపివేయడంతో పాక్ లో ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడింది. దీంతో పాటు నిత్యవాసరాల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి.

**దాడులకు దిగుతూ...**

భారత్ –పాక్ డీజీఎంఏల మధ్య జరిగిన చర్చల్లోనూ పాక్ సింధూ జలాలను పునరుద్దరించాలని కోరింది. అయితే భారత్ మాత్రం ఇందుకు అంగీకరించలేదు. ఉగ్రవాదులను తమకు అప్పగించాలని భారత్ ప్రధాన డిమాండ్ పెట్టింది. ఈ రెండు ఒకదానికి ఒకటి మెలికపడటంతో సింధూ జలాలు నిలిచిపోవడంతో పాకిస్తాన్ లోని సింధూ ప్రావిన్స్ లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంత్రి నివాసంపై దాడులకు దిగారు. ఆ నివాసానికి నిప్పంటించినట్లు వార్తలు వస్తున్నాయి. సైనికులను కూడా తరిమి కొడుతున్న పౌరుల దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సింధూ జలాలను నిలిపివేయడంతో పాక్ లోని సింధూ ప్రావిన్స్ లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో పాక్ ప్రభుత్వానికి మరింత ఇబ్బందికరంగా పరిస్థితులు తయారయ్యాయి. సింధ్ ప్రావిన్స్‌లో హింస చెలరేగింది. సింధ్ హోంమంత్రి జియా ఉల్ హసన్ ఇంటిపై దాడులు జరిగాయి. హోంమంత్రి ఇంటిని తగలబెట్టిన ఆందోళనకారులు అడ్డుకునేందుకు పోలీసుల యత్నించారు. పోలీసులపైనా ఆందోళనకారులు దాడికి దిగారు. పోలీసుల కాల్పుల్లో ఆందోళనకారుడు మృతి చెందారు.

# పాక్ లో మంత్రి ఇంటిని తగలబెట్టిన నిరసనకారులు..

**సింధు జలాల మళ్లింపుపై సింధ్ ప్రావిన్స్ లో ఆందోళనలు**
**పలు వాహనాలకు నిప్పు, జాతీయ రహదారి దిగ్బంధం**
**పోలీసుల లాఠీచార్జ్, కాల్పులతో ఇద్దరు మృతి**
**ఆగ్రహంతో విధ్వంసం సృష్టించిన ఆందోళనకారులు**



పాకిస్థాన్ లో సింధు జలాల మళ్లింపుపై రైతులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు జాతీయ రహదారిని దిగ్బంధించడంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు ఆందోళనకారులు మరణించారు. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులు పోలీసులపై దాడి చేశారు. గాయాలపాలైన వారినీ వదలకుండా ఆసుపత్రిలోకి వెళ్లి మరీ చేయిచేసుకున్నారు. లాఠీచార్జికి, కాల్పులకు ఆదేశాలిచ్చారనే అనుమానంతో నౌషేరో ఫిరోజ్ జిల్లాలోని మోరో తాలూకాలో ఉన్న సింధ్ హోంమంత్రి జియావుల్ హసన్ లాంజర్ ఇంటిపై ఆందోళనకారులు దాడిచేసి విధ్వంసం సృష్టించారు. అనంతరం హోంమంత్రి నివాసానికి నిప్పు పెట్టారు.

**ట్రక్కులు లూటీ..**

ఈ హింసాత్మక ఘటనల్లో ఆందోళనకారులు పలు ట్రక్కులను లూటీ చేసి, ఒక ఆయిల్ ట్యాంకర్‌తో సహా కనీసం మూడు వాహనాలకు నిప్పుపెట్టారు. యూరియా బస్తాలతో వెళ్తున్న ఓ ట్రక్కు నుంచి బస్తాలను కిందకు విసిరేయగా, కొందరు వాటిని తీసుకెళ్లారు. పెట్రోల్ పంపు కార్యాలయంపై దాడి చేసి నగదు దోచుకున్నారని, పోలీసులపై కర్రలతో దాడి చేశారని స్థానిక మీడియా తెలిపింది.

పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు నిరసనకారులు మృతి చెందగా, పలువురు ఆందోళనకారులు, ముగ్గురు పోలీసులు కూడా గాయపడ్డారు. జాతీయ రహదారిపై గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది. శాంతిభద్రతల పునరుద్ధరణకు నవాబ్‌షా, సుక్కూర్ నుంచి అదనపు పోలీసు బలగాలను ఘటనా స్థలానికి తరలించారు.

**నిరసనలకు కారణం ఇదే..**

సింధ్ రాష్ట్రంలో తాగు, సాగు నీటికి సింధు నదీ జలాలే ప్రధాన ఆధారం. ఇటీవల నది ప్రవాహం తగ్గడంతో రాష్ట్రంలో నీటి ఎద్దడి నెలకొంది. ఇదే సమయంలో పంజాబ్ రాష్ట్ర తాగునీటి అవసరాలను తీర్చేందుకు సింధు జలాలను మళ్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఆరు కెనాల్ లను నిర్మించాలని తలపెట్టింది. దీంతో సింధ్ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సింధు జలాలను మళ్లిస్తే తాము తాగునీటికి ఇబ్బంది పడాల్సి వస్తుందని, తమ పంట పొలాలు బీడువారుతాయని అభ్యంతరం తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం కెనాల్ నిర్మాణంపై వెనక్కి తగ్గకపోవడంతో ప్రజలు ఆందోళనలకు దిగారు.

# చంద్రబాబు ఏడాది పాలనపై జగన్ సంచలన ఆరోపణలు

- **ఏడాది కాలంలోనే చంద్రబాబు రూ.1.37 లక్షల కోట్ల అప్పు చేశారన్న జగన్**
- **రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం, సంక్షేమం కనుమరుగని విమర్శ**
- **లిక్కర్, ఇసుక, మైనింగ్‌లో భారీగా మాఫియా నడుస్తోందని వ్యాఖ్య**
- **విద్యుత్ కొనుగోళ్లలోనూ పెద్ద స్కామ్ జరిగిందని ఆరోపణ**



తెలుగుదేశం ప్రభుత్వ ఏడాది పాలనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం గత 12 నెలల్లో రాష్ట్రాన్ని అవినీతి, అప్పుల ఊబిలోకి నెట్టిందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు కూడా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

**సంక్షేమం గాలికి.. అటకెక్కిన అభివృద్ధి**

ఎన్నికల ముందు సంపద సృష్టిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మోసాలతో నింపేశారని జగన్ విమర్శించారు. "కాగ్ నివేదికను పరిశీలిస్తే అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు, సంక్షేమం ఊసే లేదు. ఈ సంవత్సర కాలంలో పెట్టుబడులు తగ్గాయి, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించింది. రాష్ట్ర ఖజానాకు ఆదాయం రావడం లేదు. అదంతా బాబు అనుకూల గజదొంగల జేబుల్లోకి వెళ్తోంది" అని ఆరోపించారు. తమ హయాంలో కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించామని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలకు మంచి పరిపాలన అందించామని జగన్ గుర్తుచేశారు.

**అప్పుల కుప్పగా మార్చారు**

చంద్రబాబును 'అప్పుల సమ్రాట్' గా అభివర్ణించిన జగన్.. కేవలం 12 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని ఆర్థికంగా అతలాకుతలం చేశారని ఆరోపించారు. "కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో 13.76 శాతం పెరుగుదల కనిపిస్తే, రాష్ట్ర రెవెన్యూలో కేవలం 3.8 శాతం మాత్రమే వృద్ధి ఉంది. మా ఐదేళ్ల పాలనలో రూ. 3,32,671 కోట్ల అప్పు చేస్తే, చంద్రబాబు కేవలం 12 నెలల్లోనే రూ. 1,37,546 కోట్ల అప్పు చేశారు. మేము ఐదేళ్లలో చేసిన అప్పును చంద్రబాబు ఏడాదిలోనే చేసి చూపించారు. అప్పులు తేవడంలోనూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మీడియాపై ధ్వజం**

కొన్ని మీడియా సంస్థల తీరుపై జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ఈనాడు, టీవీ5, ఆంధ్రజ్యోతి ఒక మాఫియాలా తయారయ్యాయి. సెకీకి సన్మానం అంటూ ఈనాడు నా ఫోటోతో ఒక కథనం ప్రచురించింది. వాస్తవానికి 2021 డిసెంబర్‌లో ఏపీతో సెకీ ఒప్పందం జరిగితే, ఆ తర్వాత రెండేళ్లకు సెకీ చైర్మన్ నియామకం జరిగింది. కానీ, ఈనాడు తప్పుడు కథనాలు రాస్తోంది. ఈనాడు పేపర్‌ను టాయిలెట్ పేపర్‌కు ఎక్కువ, టిష్యూ పేపర్‌కు తక్కువగా చూడాలి. 'దున్నపోతు ఈనితే.. దూడను కట్టేసినట్లు' ఉంది ఈనాడు తీరు. మీడియా అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**స్కాములకు అడ్డాగా రాష్ట్రం**

రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, క్వార్ట్జ్, మైనింగ్, సిలికా వంటి అన్ని రంగాల్లో మాఫియాలు రాజ్యమేలుతున్నాయని జగన్ ఆరోపించారు. "మైనింగ్ నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారు. 4 గంటల పీక్ అవర్ కోసమంటూ 24 గంటలకు యూనిట్‌కు రూ. 4.60 చొప్పున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు. మా హయాంలో రూ. 2.49కే విద్యుత్ కొన్నాం, రాష్ట్ర ఖర్చు తగ్గించాం. ఇప్పుడు విద్యుత్ కొనుగోలులోనూ పెద్ద స్కామ్ జరిగింది" అని ఆయన వివరించారు. ఉర్సా అనే సంస్థకు బిడ్ లేకుండా రూ. 2 వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా కట్టబెట్టారని, అమరావతి పేరుతో దోపిడీ స్కాములకు పరాకాష్టగా నిలిచిందని జగన్ ఆరోపించారు. తాము కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని, తమ యుద్ధం చంద్రబాబుతోనే కాకుండా, చెడిపోయిన ఎల్లో మీడియాతో కూడా అని ఆయన వ్యాఖ్యానించారు.




పెన్ పవర్ ప్రకాశం

# ఒంగోలులో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ రద్దు అవాస్తవం

-విద్యార్థులు, తల్లితండ్రులు ఆందోళన చెందవద్దు
- మొదటి సంవత్సరం విద్యార్థులు మాత్రమే ఇడుపులపాయకు తరలింపు
- ద్వితీయ సంవత్సరం నుండి ఫైనల్ ఇయర్ విద్యార్థుల వరకు ఎస్ ఎస్ ఎన్ ఇంజనీరింగ్ కళాశాలలో తరగతులు
- స్పష్టం చేసిన మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 22**

ఒంగోలులో ట్రిబుల్ ఐటీ క్యాంపస్ రద్దు అవుతుందన్న కొన్ని పత్రికల కథనాలు అవాస్తవమని విద్యార్థులు, తల్లితండ్రులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గత కొద్ది రోజులుగా ఒంగోలులోని ట్రిబుల్ ఐటి క్యాంపస్ రద్దు అవుతుందంటూ కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాల దృష్ట్యా ఈ అంశంపై ట్రిబుల్ ఐటీ క్యాంపస్ అధికారులతో గురువారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సమీక్షించారు. దీనికి సంబంధించి అన్ని విషయాలు మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒంగోలులో త్రిబుల్ ఐటీ క్యాంపస్‌ని రావ్ అండ్ నాయుడు ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్ ఎస్ ఎన్ ఇంజనీ రింగ్ కాలేజీలో నిర్వహి స్తున్నారు. కానీ ఇప్పుడు రావ్ అండ్ నాయుడు కాలేజీ యాజమాన్యం లీజుకు నిరాకరిస్తోందని, అందు వలనే రావ్ అండ్ నాయుడు కళాశాలలో మొదటి సంవత్సరం విద్యనభ్యసించే ఇంజనీరింగ్ విద్యార్థులను మాత్రమే ఇడుపులపాయ త్రిబుల్ ఐటీ క్యాంపస్ కి మార్చడం జరుగుతుందని తెలిపారు. ఎస్.ఎస్. ఎన్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యనభ్యసించే సెకండ్ ఇయర్ నుంచి ఫైనల్ విద్యార్థులు యధావిధిగా ఇక్కడే కొనసాగుతారని తెలిపారు. విద్యార్డులు తల్లితండ్రులు ఎవరూ ఆందోళన చెందవద్దని గత ప్రభుత్వం త్రిపుల్ ఐటీ క్యాంపస్ కి భవనాలు నిర్మించకపోవడం వల్లే ఈ దుస్థితి అని, కొత్త క్యాంపస్ భవనాలు నిర్మించే వరకు ఈ సర్దుబాటు కొనసాగుతుందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# జూన్ 1 నుంచి నిలిచి పోనున్న ఎండియు వాహనాలు

ఇకనుంచి డీలర్ షాపుల వద్దనే రేషన్ పొందాలి.
ఆందోళన నిరసన వ్యక్తం చేస్తున్న వికలాంగులు వృద్ధులు వ్యవసాయ కూలీలు.
రేషన్ బియ్యం పంపిణీలో అవినీతిని నిరోధించడానికే
ఎం డి యు వాహనాల నిలిపివేత- రాష్ట్ర ప్రభుత్వం.




కొమరోలు పెన్ పవర్ మే 22

జూన్ 1వ తేదీ నుంచి ఎండియు వాహనాలను రద్దు చేస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో వృద్ధులు, వికలాంగులు, స్థూలకాయులు వ్యవసాయ కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వినియోగదారులు డీలర్ షాపుల వద్దకు వెళ్లి బియ్యం, పంచదార, కందిపప్పు ,వంట నూనె తదితర అన్ని రకాల నిత్యవసర వస్తువులను పొందేవారు. దీనితో రేషన్ షాపుల వద్ద రద్దీ ఏర్పడి వికలాంగులు, వృద్ధులు,,స్థూలకాయులు, వ్యవసాయ కూలీలు గంటల తరబడి క్యూ లలో నిలబడి రేషన్ పొందవలసి వచ్చేది .అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వినియోగదారుల ఇబ్బందులను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎండియు వాహనాలను ఏర్పాటు చేసి ఇంటి వద్దకే నిత్యవసర వస్తువులను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆ మేరకు ఐదు సంవత్సరాలపాటు ఆ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగింది .కాగా 2024లో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం కూడా ఎండియూ వాహనం రంగు మార్చి ఏడాది పాటు ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించింది. కాగా రేషన్ బియ్యం పక్క దారి పడుతున్నట్టుగా గుర్తించింది. అందులో ఎండియు వాహనాల ఆపరేటర్ల పాత్ర కూడా ఉన్నట్లుగా అనుమానించింది. అందువల్ల రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలను నివారించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జూన్ 1వ తేదీ నుంచి ఇంటింటికి బియ్యం సరఫరా చేసే వాహనాలను నిలిపి వేయుటకు నిర్ణయం తీసుకున్నది. అందువల్ల ఇక జూన్ 1వ తేదీ నుంచి వినియోగదారులు డీలర్ షాపుల వద్దకు వెళ్లి స్టేషన్ పొందవలసి ఉంటుంది. దీనితో వృద్ధులు, వికలాంగులు స్థూలకాయులు, వ్యవసాయ కూలీలు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రేషన్ షాపుల వద్దకు రాలేని పరిస్థితిలో ఉన్న వినియోగదారులకు ఇంటి వద్దకే రేషన్ చేర్చే ఏర్పాటు చేయనున్నట్లుగా ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నారు.

# ప్రతి రైతుకు న్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- రైతు కుటుంబాల్లో వెలుగులు నింపాలి -నల్లబర్లీ పొగాకు రైతుకు అండగా ప్రభుత్వం
-అన్నదాతలంటే సీఎం చంద్రబాబుకు అపారగౌరవం-పొగాకు నిల్వలను కచ్చితంగా నిర్ధారించాలి
-ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగరాదు -వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
-టెలికాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 22**

నల్లబర్లీ పొగాకు రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనునిత్యం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం నల్లబర్లీ పొగాకు కొనుగోలు సమస్యపై ప్రభుత్వం స్పందించి మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వద్ద ఉన్న పొగాకు నిల్వలపై లోతైన నిర్ధారణ చేపట్టేందుకు అవసరమైన చర్యలను వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఏ ఒక్క బర్లి రైతుకు నష్టం జరగరాదనే ప్రభుత్వ ఆకాంక్షను, సీఎం చంద్రబాబు సూచనలను అధికారుల వద్ద వ్యక్తం చేశారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని, ప్రభుత్వానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. ఏ ఒక్క బర్లి రైతుకు అన్యాయం జరుగుకూడదని రాజకీయ వివక్ష లేకుండా అర్హులైన ప్రతి రైతుకు సంబంధించి పంట నిల్వలు నమోదు చేసి తీరాలన్నారు. ఆర్ బి కే పరిధిలోని క్రాప్ డేటా ఆధారంగా రైతుల సమగ్ర సమాచారాన్ని విధిగా సేకరించాలని ఆదేశించారు. ప్రణాళికబద్ధంగా ప్రతి రైతు వివరాలు , సాగు విస్తీర్ణం, పంట ఉత్పత్తి,పంట నిల్వలు, విక్రయాలు,నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ సూచన లక్ష్యాన్ని చేరుకునేందుకు మూడు రోజుల్లో సమగ్ర వివరాలను నమోదు చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. పర్చూరు నియోజకవర్గంలో అత్యధికంగా నల్లబర్లీ సాగు జరిగిందని, తమ రైతాంగానికి మేలు చేకూరేలా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వివరించారు. అవసరమైన ప్రాంతాల్లో ఇతర సబ్ డివిజన్ అధికారుల సహకారం తీసుకొని నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నల్లబర్లీ పొగాకు రైతుల సమస్యను ప్రభుత్వం పట్టించుకోని రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

**ఆది నుంచి సాంబన్న అన్నదాతల వెంటే ....**


నల్లబర్లీ పొగాకు రైతు సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతులకు అండగా భరోసాగా నిలుస్తున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వ్యవసాయశాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి సమస్య తీవ్రతను వెల్లడించారు. ఎమ్మెల్యే ఏలూరి పట్టుబట్టి మరి ప్రభుత్వం పెద్దలతో మాట్లాడి వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు, పొగాకు కంపెనీలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయించారు. వెంటనే పొగాకు కొనుగోలుకు సంబంధించి ప్రత్యేక మానిటరింగ్ సేల్ ఏర్పాటు చేసేలా కృషి చేశారు. తర్వాత ఒక కంపెనీలు పంట కొనుగోలుకు ముందుకు రాకపోవడంతో రైతుల వేదనకు స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి ప్రభుత్వం పెద్దలతో మాట్లాడారు. నేరుగా రైతు చెంతకే ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ వచ్చి రైతు సమస్యలు తెలుసుకునేలా ప్రభుత్వంపై వత్తిడి చేశారు. అలాగే టొబాకో బోర్డ్ చైర్మన్ కలిసి పంట నిల్వలు గత ఐదేళ్ల పొగాకు ధరలు, దిగుబడికి సంబంధించి ప్రత్యేక వివరాలను అందజేశారు. రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేసి రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. ఇటీవల నిర్వహించిన పర్చూరు నియోజకవర్గ మహానాడు, బాపట్ల పార్లమెంటు మహానాడు, జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం, క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశాలలో పొగాకు రైతు పండుగ నిలిచేలా తీర్మానాలు చేయించారు. రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులు పడుతున్న ఇబ్బందిని నేరుగా ముఖ్యమంత్రి కి విన్నవించారు. రైతాంగం పడుతున్న వేదనను ఒక నివేదిక రూపంలో అందించి ప్రభుత్వం స్పందించేలా ఎమ్మెల్యే ఏలూరి చూపిన చొరవ కృషి మరువలేనిది.

**అధికారుల ఉరుకులు పరుగులు... :** నల్ల బర్లి పొగాకు సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి పట్టు వదలని విక్రమార్కుడిలా రైతు సమస్యను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు,వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తూ రైతులకు మేలు చేయాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో పంట నిల్వలను గుర్తించేందుకు ప్రభుత్వం రూపొందించిన యాప్ లో అనుసంధానం చేస్తున్నారు. ఈ ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వానికి సమగ్ర సమాచారం అందించాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారులను ఆదేశించడంతో క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పరుగులు తీస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు రైతు సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే ఏలూరి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏ ఒక్క పొగాకు రైతు నష్టపోకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎక్కడా కూడా రాజకీయ వివక్ష లేకుండా రైతన్న పేర్లు నమోదుకు సహకరించాలని సూచించారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# యోగాంధ్ర 2025 పై కలెక్టర్ సమీక్ష

- యోగాంధ్ర విజయవంతమయ్యేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 22**

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని.. యోగాంధ్ర-2025 మాసోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తో కలసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశమై జిల్లాలో "యోగాంధ్ర 2025" మాసోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని.. "యోగాంధ్ర 2025" పై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించడంతోపాటు, ముందస్తు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఏపి రోజు ఏపి కార్యక్రమం నిర్వహించాలని, అందుకు చేపట్టవలసిన చర్యలపై గ్రామ, మండల, జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలు రుపొందించాలన్నారు. దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగా ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు కృషి చేయాలని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో ముందస్తు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. అందులో భాగంగా జూన్ 18వ తేదీన 5 వేల మంది స్వయం సహాయక సభ్యులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని, అందులో భాగంగా మే 26వ తేదీన.. జూన్ 2, 8, 15 తేదీల్లో జిల్లా లోని పర్యాటక ప్రదేశాల్లో కనీసం వేయి మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. యోగ పై గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రధాన మునిసిపాలిటీలలో, ప్రతి గ్రామంలో యోగ రోడ్డులను ప్రజలందరికీ తెలియజేసి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలందరూ యోగా చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో 100మంది మాస్టర్ ట్రైనర్స్ ను, మండల స్థాయిలో 200 మంది ట్రైనర్స్ ను గుర్తించి జాబితాను రుపొందించాలని జిల్లా కలెక్టర్, ఆయుష్ శాఖ అధికారులను ఆదేశించారు. యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో యోగాంధ్ర-2025 మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమించాలన్నారు. ప్రత్యేకించి మండల స్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాలు, ఉపాధి హామీ కూలీలు, పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఎస్ హెచ్ జీ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు.. మొదలైన శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజలంతా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలన్నారు. అందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన పెంచాలన్నారు. ప్రజలు, వివిధ సంస్థలు, మీడియా సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు యోగా మంత్ లో భాగంగా శిక్షణలు, ప్రత్యేక యోగాలు.. నిర్వహించి, స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో భాగంగా హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగుసూచనలు జారీ చేశారు.

జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ - 2025" లో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరిస్తూ, అందుకనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పి అశోక్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఆయుష్ శాఖ ఆర్డిడి పద్మజాతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరి హర క్షేత్రంలో వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

- విశేష పూజలు, అభిషేకం, హోమాలు నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 22**

హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు,శిద్దా కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు,ఉభయ దాతలు, భక్తులు;రుత్వికుల ఆధ్వర్యంలో గురువారం ఉదయం;గణపతి పూజ, పుణ్యాహవచనం,అగ్ని ప్రతిష్ఠ,గణపతి హోమం,మన్య సోక్తహోమం,శ్రీ ఆంజనేయ స్వామి వారి మూల మంత్ర హోమం,నవ గ్రహ హోమం, మహా పూర్ణాహుతి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, ఆర్యవైశ్య మహిళ భక్తుల నిర్వహణలో 108 కలశాల తో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి గంగా జలం, పంచామృత,సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. అభిషేక సేవల అనంతరం స్వామి వారికి లక్షనాగ వల్లి దళార్చన నిర్వహించారు.అనంతరం శ్రీ శిద్దా వెంకట సుబ్బమ్మ, వెంకటేశ్వర్లు ట్రస్ట్ అధ్వర్యంలో భక్తులకు,అన్న ప్రసాదాలు అందచేసారు.

**వైభవంగా శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి నగరోత్సవం**

హనుమ జయంతి సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రం నుండి చీమకుర్తి పుర వీధుల్లో స్వామి వారి నగరోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. చీమకుర్తి కి చెందిన హనుమాన్ భక్తులు,ఆర్యవైశ్య మహిళలు స్వామి వారి నగరోత్సవంలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం ఆలాపన చేశారు.ఈ కార్యక్రమంలో, ఆలయ ఇంచార్జ్ ఎమ్. వెంకటేశ్వర్లు,ఆలయ అర్చకులు సుబ్రమణ్య శర్మ,హరి వెంకట కుమారా చార్యులు,హరి కృష్ణ శర్మ,కృష్ణ శర్మ,ఉభయ దాతలు,భక్తులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యాబోధన, క్రీడా పోటీలు

### అభినందించిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 22**

చంద్రశేఖరపురం పట్టణంలోని గ్రంథాలయ శాఖ గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ రావు ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులు నాగి శెట్టి వెంకట్రామయ్య, తోట శీను, భారతి వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించారు. ఈరోజు జరిగిన విజ్ఞాన తరగతులలో భాగంగా నీతి కథలు బోధించుట మరియు చెప్పించుట, పిల్లలను ఉత్సాహపరచుటకు పాటలతో డాన్స్ పోటీలు నిర్వహించారు తదుపరి ఇంగ్లీషు, లెక్కలు బోధన చేసి చెప్పించుట, క్రీడ పోటీలు నిర్వహించారు. శిక్షణ తరగతులకు 26 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని అలాగే రెండు సభ్యత్వంలు చేర్పించడమైనదని గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు తెలిపారు ఈ సందర్భంగా వేసవి సెలవుల్లో ఎండలకు తిరగకుండా ప్రతి సంవత్సరము గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరమును ఏర్పాటు చేసి ఉపాధ్యాయులుచే విద్యాబోధన, క్రీడా పోటీలు, పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ ను కల్పించడం అభినందనీయమని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## పొదిలిలో ఘనంగా తిరంగా యాత్ర



**పొదిలి, పెన్ పవర్, మే 22**

పొదిలిలో గురువారం నాడు తిరంగా యాత్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని విశ్వనాధపురం లో గల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి పెద్ద బస్టాండ్ వరకు తిరంగా యాత్రను నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ పాహల్గాం ఉగ్రవాదుల దాడులకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ పూర్తిస్థాయిలో విజయవంతం కావడం భారతజాతి గర్వించదగ్గ విషయమన్నారు ఈ సంఘటనతో పాకిస్తాన్ ఉగ్రవాదులకు భారతదేశ పౌరుషం, ప్రతీకారం అర్థమయ్యే ఉంటుందన్నారు వీరోచిత పోరాటం చేసి అమరులైన సైనికుల త్యాగాలకు, భారత త్రివిధ దళాల సంఘీభావంగా నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమం భారతదేశ ఔనిత్యాన్ని, సమైక్యతను చాటుతోందన్నారు భారతదేశంలో ఎన్నో కులాలు, మతాలు ఉన్నప్పటికీ, ఆపద సమయంలో భారతదేశ సార్వభౌమత్వాన్ని సమగ్రతను కాపాడుకునేందుకు అన్ని మతాలు ఒక్కటేనని ఆపరేషన్ సింధూర్ ద్వారా నిరూపితమైందని విజయలక్ష్మి చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ వర్గాలకు చెందిన ప్రజలు , బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలు త్రివర్ణ పతాకాలను చేత పట్టుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 22**

స్థానిక వలేటివారిపాలెం పంచాయతీ లో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణముఖ శ్రీ అభయ ఆంజనేయ స్వామి కి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, శాంతి, సమృద్ధి కోసం హనుమంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట కాకుమాని ఆంజనేయులు, కాకుమాని హర్ష, వలేటి మధు, పరిటాల భాస్కర్, గుత్తా కొండయ్య, వలేటి నరసింహం, గుత్తా మధు తదితరులు ఉన్నారు.



# షర్మిల అరెస్టు అన్యాయం

## మండిపడ్డ కాంగ్రెస్ నేత సైదా



**పొదిలి, పెన్ పవర్, మే 22**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ని ప్రభుత్వం అరెస్టు చేయడం అన్యాయమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు గురువారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ షర్మిలారెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించారు విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కు జరుగుతున్న అన్యాయానికి బాసటగా నిలచి, వారికి మద్దతుగా శాంతియుతంగా ఉక్కు దీక్ష చేస్తున్న షర్మిలమ్మను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించడం దుర్మార్గమైన చర్యగా సైదా అభివర్ణించారు ఈ సంఘటన చూస్తుంటే ప్రజలు ప్రజాస్వామ్య ప్రభుత్వంలోనే ఉన్నారా? అనే సందేహం కలుగుతుందని సైదా వ్యాఖ్యానించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రైవేటీకరణ చేసేందుకు నష్టాల సాకుతో 2000 మంది కార్మికులను తొలగించారని, అలాగే మరో 3,000 మంది కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించేందుకు కుట్రలు పన్నుతున్నారని, అందుకు నిరసనగా షర్మిలారెడ్డి దీక్ష చేస్తుంటే ఆమెను అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని సైదా ప్రశ్నించారు కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వాలు పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్లు పరుస్తున్నారని, భారత దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతున్నారంటూ సైదా తీవ్రంగా విమర్శలు గుప్పించారు తనది పారదర్శకమైన, నిజాయితీపరమైన పాలనగా చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలోని 21 ఎకరాల భూమిని ఎకరా 99 పైసల చొప్పున ఒక బడా సంస్థకు ఇవ్వడమేమిటని? సైదా ప్రశ్నించారు ఈ సంఘటనతోనే చంద్రబాబు ప్రభుత్వ పాలన వైఖరి ఏమిటో తెలుస్తుందని సైదా వ్యంగంగా వ్యాఖ్యానించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును, ఆయా ప్రభుత్వాల అవినీతిని ప్రజలు గమనిస్తున్నారని వారికి సరైన సమయంలో సరైన గుణపాఠం ప్రజలు నేర్పిస్తారని సైదా చెప్పారు.

## పొదిలిలో జగన్మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన వైకాపా నాయకులు



**పొదిలి, పెన్ పవర్, మే 22**

పొదిలిలో త్వరలో జరగనున్న మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను గురువారం నాడు వైకాపా నాయకులు పరిశీలించారు ఈనెల 28వ తేదీన జగన్మోహన్ రెడ్డి పొదిలి పట్టణంలోని పొగాకు బోర్డు వేలం కేంద్రాన్ని సందర్శించనున్నారు ఈ సందర్భంగా జగన్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఆ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు పరిశీలించారు ఏర్పాట్లను పరిశీలించిన వారిలో వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు, దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా వైకాపా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, మార్కాపురం వైకాపా యువ నాయకులు అన్నా కృష్ణ చైతన్య, కనిగిరి వైకాపా ఇన్చార్జి దద్దాల నారా యణ, రాష్ట్ర వైకాపా కార్యదర్శి కె.వి రమణా రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేలు ఉగ్ర, నజీర్ అహ్మద్‌కు ఘనసత్కారం

**పీసీపల్లి పెన్ పవర్ మే 22**

పెదఅలవల పాడు పంచాయతీ పరిధిలోని పాలేటి గంగ దగ్గర ఉన్న 36 అడుగుల అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం నుండి వరుసగా మూడు రోజులు జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను నిర్వహించారు . ఎడ్ల పోటీలను తిలకించేందుకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమద్ నజీర్ అహ్మద్, సాప్ చైర్మన్ రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని కార్యనిర్వహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. పిలిచిన వెంటనే ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురుగమ్మి ఎంపీటీసీ చెరుకూరి సతీష్ కుమార్ , పోతవరం సర్పంచ్ రావి రాజా, అలవలపాడు మాజీ సర్పంచ్ వడ్డెంపూడి శ్రీను, శ్రీ అభయాంజనేయ దేవాలయ చైర్మన్ కొంపల్లి మాలకొండయ్య ,కొంపల్లి అర్జున్, కొంపల్లి మధు ,కాటన్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెలిది మాలకొండయ్య , ఏనుగంటి సోమయ్య, గుదె నాగేశ్వరరావు, వేమూరి సుబ్బారావు ,రావి నాగేశ్వరరావు, రావి రవి తదితరులు ఉన్నారు.



# దర్శిలో పోలీసుల కార్డన్.. సెర్చ్

- 30 మోటార్ సైకిళ్ళు, మూడు ఆటోలు స్వాధీనం




**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 22**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు దర్శి పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి గురువారం దర్శిలోని సాయినగర్ లో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ లో పోలీస్ లు ఆయా ప్రాంతాలోని అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల ఇళ్లల్లో, గ్రామ శివారులు, ముఖ్యమైన కూడళ్లు, పలు షాప్ లలో డ్రోన్ కెమెరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని మూడు ఆటోలు, 30 బైకులను స్వాధీనం చేసుకున్నారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. వారి ప్రాంతంలో చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలని కోరారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ లో దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, దర్శి సీఐ రామారావు, దర్శి ఎస్సై మురళి, గౌస్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.



# యోగా ఉపయోగాలపై అవగాహన కల్పించాలి

## - మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 22**

రాష్ట్రంలో నిర్వహించబోతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగా వలన కలిగే ఉపయోగాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో గురువారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంతోషం, ఆరోగ్యకరమైన సమాజం ఆవిష్కృతమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిన నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో నిర్వహించేందుకు చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ దిశగా గ్రామస్థాయిలోనూ అవసరమైన ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కలెక్టర్ చేశారు. గ్రామస్థాయిలో ప్రధానమైన స్థలాల్లో వాల్ పెయింటింగ్స్, తదితర రూపాలలో ప్రజలకు అవగాహన కల్పించి ఈ యోగా దినోత్సవం లో విస్తృతంగా పాల్గొనేలా చూడాలని చెప్పారు. ఈ దిశగా ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు. జిల్లాలో కనీసం 10 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూన్ 21 లోగా వివిధ రూపాలలో నిర్వహించే పోటీలలోనూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఎం. హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా ఆయుష్ అధికారి భీమ్ నాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు





**గిద్దలూరు పెన్ పవర్ మే 22**

రాచర్ల మండలం అనుమలవీడు గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్తలు మాజీ ఎమ్మెల్యే పిడతల రామభూపాల్ రెడ్డి, పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు హోమాలు జరిగాయి. ఆంజనేయస్వామి అభిషేక కార్యక్రమంలో కుటుంబ సమేతంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి వస్తున్న భక్తులకు మధ్యాహ్నం ధర్మకర్తలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానాన్ని చేపట్టారు. ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# ఆనికాళ్లపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడిగా యడవల్లి నారాయణరెడ్డి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 22**

చంద్రశేఖరపురం మండలంలోని ఆనికాళ్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి అధ్యక్షుడిగా యడవల్లి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల మాధవ, బూత్ కన్వీనర్ గా షేక్ అబ్దుల్ రహిమాన్ ను ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా యడవల్లి నారాయణరెడ్డి మాట్లాడుతూ మాపై నమ్మకముతో పార్టీ బాధ్యతలను అప్పగించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి, మండల పార్టీ నాయకులకు, గ్రామ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ సొసైటీ అధ్యక్షులు తోడేటి గోపి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల క్లస్టర్ ఇంచార్జి యన్ సి మాలకొండయ్య, టిడిపి సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్, యూనిట్ ఇన్చార్జిలు బత్తుల వెంకటాద్రి,చావా చంద్రశేఖర్, కోనంగి వెంకటకొండయ్య, షేక్ అక్బర్, మూరం జనార్ధన్ రెడ్డి, మునగల వెంకటేశ్వర్లు, చింతం నాగభూషణం, కామనబోయిన వెంకటస్వామి,రేనాటి వెంకటేశ్వర్లు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మా సమస్యలను పరిష్కరించండి

## - ముఖ్యమంత్రికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల వినతి

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 22**



ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో (విలేజ్ హెల్త్ క్లినిక్లలో) పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నిరవధిక సమ్మె ఒంగోలు కలెక్టరేట్ వద్ద 24వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మాట్లాడుతూ తమ సమస్యలపై సీఎం న్యాయం చేయాలని సమస్యలను పరిష్కరించాలని వినూత్న రీతిలో అయ్యా సీఎం గారు మా సిహెచ్ఓ 'స్ వైపు చూడండి " అంటూ ప్రదర్శన చేశారు. గ్రామాలలో వైద్య సహాయం అందక గ్రామీణ ప్రజలు ఆర్ఎంపీల ను , 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లలేక ఇబ్బందులు పడుతూ ఉంటే ప్రభుత్వం అలానే చూస్తూ ఉందన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ఇబ్బంది లేకుండా గ్రామీణ ప్రజలకు వైద్య సహాయం అందిస్తూ ఉంటారని అయినా గాని ప్రభుత్వం వారి న్యాయమైన సమస్యలపై డిమాండ్లపై పరిష్కారం తీసుకాకపోవడం ఎటువంటి అడుగులు వేయకపోవడం చాలా శోచనీయం అన్నారు. వారు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రి , నారా లోకేష్ లను ప్రభుత్వం ఉన్న అధికారులను కోరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని 538 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# - ఈనెల 28న వై.యస్.జగన్ పొదిలి పర్యటన

## - పొగాకు వేలం కేంద్రం వద్ద పొగాకు రైతులతో జగన్ ముఖాముఖి - వైసీపీ నేతల వెల్లడి

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 22**



రైతన్నలకు అండగా జగనన్న పొగాకు రైతులతో మాట్లాడేందుకు ఈనెల 28వ తేదీన జిల్లాలోని పొదిలి పొగాకు వేలం కేంద్రం వద్దకు వస్తున్నట్లు వైసిపి ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. వైసిపి జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ నాడు జగన్ హై గ్రేడ్ పొగాకు క్వింటాకు రూ. 36 వేలు, లో గ్రేట్ పొగాకు కు రూ. 33 వేలు ఇప్పించారన్నారు. గిట్టుబాటు ధరలు దక్కని సమయంలో ప్రభుత్వ రంగ సంస్థలైన మార్క్ ఫెడ్ ను రంగంలోకి దించి, దానికి నిధులు కేటాయించి గిట్టుబాటు ధరలు కు కొనుగోలు చేయించారన్నారు. వైయస్సార్, జగన్ ల పరిపాలనలో వ్యవసాయం పండుగలా సాగితే, చంద్రబాబు హయాంలో మాత్రం దండగలా సాగుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలు ఆహారం తీసుకోకుండా ఆకలి రాకుండా చంద్రబాబు నాయుడు టాబ్లెట్లను తయారు చేయాలని సూచించారు. చంద్రబాబుది దివాలా కోరు ప్రభుత్వమన్నారు. కందులు, మినుము, పెసలు, మిర్చి మార్కెట్లో అత్యధిక ధరలు పలుకుతుంటే , రైతుల వద్ద మాత్రం అత్యంత ధరకు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారీలు మధ్యలో దోచుకుంటున్నారని విమర్శించారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలలో వేస్తామని ప్రగల్భాలు పలికిన రాష్ట్ర మంత్రి మనోహర్ నాయుడు హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇంటింటికి రేషన్ పథకాన్ని చంద్రబాబు నాయుడు తూట్లు పొడిచారన్నారు. వాహనాలు నిలిపివేయటం, ఎండీలను తొలగించటం దుర్మార్గమన్నారు. ఎండిఓ లకు వైసీపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 28న పొదిలిలో జగన్ పర్యటనలో రైతులు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, చుండూరు రవి,దద్దాల నారాయణ,అన్నా కృష్ణ చైతన్య,మాజీ ఎమ్మెల్యే లు ఉడుముల శ్రీనివాస రెడ్డి,కసుకుర్తి ఆదెన్న,రాష్ట్ర కార్యదర్శి కె వి రమణా రెడ్డి, దుంపా రమణమ్మ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు తనయుడికి మాస్టర్స్ డిగ్రీ ప్రధానం





**చంద్రశేఖరపురం,పెన్ పవర్ మే 22**

కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గారి కుమారుడు భువనేష్ యునైటెడ్ స్టేట్స్‌లోని న్యూజెర్సీలోని హోబోకెన్‌లో ఉన్న ఒక ప్రముఖ ప్రైవేట్ పరిశోధనా విశ్వవిద్యాలయం స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పొట్టభద్రులయ్యాడు ఇంజనీరింగ్ మరియు సైన్స్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందాడు. బుధవారం ఈ సంస్థ 153వ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని న్యూజెర్సీలోని హోల్మ్‌డెల్‌లోని పి ఎన్ సి బ్యాంక్ ఆర్ట్స్ సెంటర్‌లో గ్రాడ్యుయేషన్ వేడుక జరిగింది. స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు డాక్టర్ నారిమన్ ఫర్వార్డిన్ ఈ డిగ్రీలను అధికారికంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొని మాస్టర్స్ డిగ్రీ పట్టా అందుకున్న తమ కుమారుడు భువనేష్ ను అభినందించారు .

# నేడు ప్రకాశం జిల్లా మహానాడు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 22**

ప్రకాశం జిల్లా మహానాడు కార్యక్రమం శుక్ర వారం సాయంత్రం 3 గంటలకు ఒంగోలులోని బృందవనం ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుందని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, అలాగే ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మంత్రి వర్యులు, ప్రకాశం జిల్లా నియోజవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్చార్జులు, ఎమ్మెల్సీ, నామినేటెడ్ హోదాలో ఉన్న చైర్మన్లు, డైరెక్టర్లు జిల్లా మహానాడు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. శుక్ర వారం ఒంగోలు నగరంలో జరగనున్న ప్రకాశం జిల్లా మహానాడు సభా కార్యక్రమానికి ప్రకాశం జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఎన్టీఆర్ అభిమానులు అందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రకాశం జిల్లా మహానాడు సభను విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

# సర్ ప్లస్ టీచర్ల వివరాలు వెల్లడించాలి

### ఏపీటీఎఫ్ సి ఎస్ పురం మండల శాఖ

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 22**

సర్ ప్లస్ టీచర్ల వివరాలు అధికారికంగా వెల్లడించకుండా బదిలీ దరఖాస్తు చేసుకోవడం కష్టసాధ్యమని, వెంటనే అధికారులు సర్ ప్లస్ టీచర్ల వివరాలు అధికారికంగా వెల్లడించాలని ఏపీటిఎఫ్ సి యస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జె యస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఏ ఏ పోస్టులు రేషనలైజేషన్ అయ్యాయో అధికారులు తెలియ చేసి, గందరగోళ పరిస్థితులు చక్క

## జగన్‌ను కలిసిన బుర్రా



కందుకూరు పెన్ పవర్, మే 22

తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మాజీ శాసన సభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధు సూదన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## 70 శాతం మంది ఉపాధ్యాయులకు స్థానచలనం

### బదిలీలకు దరఖాస్తుల స్వీకరణ మొదలు
### తొలి రోజు వెన్నాడిన సాంకేతిక సమస్యలు



ఒంగోలు, పెన్ పవర్, మే 22

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునే ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమైంది. మారిన విధానాలకు అనుగుణంగా ఉమ్మడి ప్రకాశంలో 70 శాతం మందికి స్థానచలనం ఉంటుందని అంచనా. ముందుగా ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. తొలిరోజు మధ్యాహ్నం వరకు సర్వర్ పనిచేయలేదు. మధ్యాహ్నం తర్వాత అందుబాటులోకి వచ్చినా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో ఎక్కువ మంది సమర్పించలేకపోయారు. విషయాన్ని ఐటీ సెల్ ద్వారా రాష్ట్ర కార్యాలయానికి తెలిపినా ఇంకా కొలిక్కిరాలేదు. గురువారం హెచ్‌ఎంలు తప్పనిసరిగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.

**సెలవులొద్దని ఆదేశాలు:** ఉమ్మడి ప్రకాశంలో ఒకే చోట అయిదేళ్లు పనిచేసిన వారు తప్పనిసరిగా బదిలీ అవుతారు. రెండేళ్లు నిండినా అభ్యర్థన బదిలీలు కోరుకోవచ్చు. ఈ నిబంధనలతో 200 మంది హెచ్‌ఎంలు దరఖాస్తు చేసే అవకాశం ఉంది. అదేవిధంగా స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీల బదిలీలకు ఆన్‌లైన్‌లో అవకాశం ఇచ్చినప్పటికీ తొలిరోజు సాంకేతిక కారణాల వల్ల ఎవరూ దరఖాస్తులు సమర్పించలేకపోయినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలోని 56 మండలాల ఎంఈవోలు బుధవారం డీఈవో కార్యాలయానికి వచ్చారు. మారిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సమాచారం అందించి వెళ్లారు. పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తయ్యేవరకు డీఈవో కార్యాలయం ఉద్యోగులెవరూ సెలవులు పెట్టవద్దని డీఈవో ఎ.కిరణ్ కుమార్ అదేశాలిచ్చారు.

## తక్షణ స్పందనతోనే బాధితులకు భరోసా

### డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్.. పక్కన ఏఎస్పీ నాగేశ్వరరావు

కనిగిరి, పెన్ పవర్, మే 22

ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేస్తామనే భరోసా ఇవ్వాల్సిన బాధ్యత పోలీసులుగా మనపై ఉందని జిల్లా ఎస్పీ ఏఆర్.దామోదర్ అన్నారు. జిల్లా స్థాయి నేర సమీక్షా సమావేశం కనిగిరిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కేసులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ముఖ్యంగా మహిళలు, బాలికల అదృశ్యమైన ఉదంతాలపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. అతి తీవ్రమైన నేరాలకు సంబంధించి త్వరగా దర్యాప్తు పూర్తి చేసి తగిన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణాలు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. శాంతిభద్రతలకు పదే పదే విఘాతం కలిగిస్తే పీడీ చట్టం ప్రయోగించనున్నట్లు హెచ్చరించారు. అనంతరం రూ.15 లక్షల విలువైన ఆభరణాలు, నగదును రికవరీ చేసినందుకు కొండపి సీఐ జి.సోమశేఖర్, ఎస్సై ప్రేమ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ సురేష్ రెడ్డిని అభినందించి ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేశారు. నేర సమీక్షలో అదనపు ఎస్పీ కె.నాగేశ్వరరావు, డీఎస్పీలు, డీసీఆర్బీ సీఐ, ఎస్బీ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు

### దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో శోభ యాత్ర -అభయాంజనేయ స్వామి గ్రామోత్సవం

### సీతా,రామ,లక్ష్మణ ఆంజనేయ వేశాలతో సంబరంగా సాగిన శోభాయాత్ర







గిద్దలూరు పెన్ పవర్ మే 22

గిద్దలూరు పట్టణంలోని రేడియోభావి సెంటర్లో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం నాడు హనుమత్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయాన్నే స్వామికి ప్రత్యేక అభిషేకాది కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామి సర్వాంగసుందరంగా సింధూరం ,పట్టు వస్త్రాల తో అలంకరించారు. లక్ష తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అభయాంజనేయ స్వామిని దర్శించునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తుల దర్శనానికి దేవాదాయశాఖ ఏవో ఈఓ చిక్కుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలనొసంగారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదవితరణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. వేలాదిమంది అన్నప్రసాధాన్ని స్వీకరించారు. సాయంత్రం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ శోభా యాత్ర అంగరంగ వైభవంగాసాగింది .హనుమంతుని చిత్రంతో కూడిన కాషాయ జండాలను ధరించి మోటారుబైక్ ర్యాలీ పురవీధుల్లో సాగింది. జై శ్రీ రామ్ జై హనుమాన్ నిదాలతో పురవీధుల్లో మార్మోగాయి. ఈ సందర్భంగా సీతా, రామ లక్ష్మణ ఆంజనేయ పరివారం అంగద జాంభవంతుల



వేశధారణలు అందుకు తగ్గ గీతాలు వారి అభినయం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామిని సుందరంగా అలంకరించిన వాహనంపై ఉంచి నగరోత్సవం నిర్వహించారు. భక్తులు కాయాకర్పూరం సమర్పించి మ్రొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనముగా హనుమాన్ జయంతి వేడుకలు









చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 22

చంద్రశేఖరపురం మండలంలో చంద్రశేఖరపురం, కోవిలంపాడు, నాగులవరం,శీలంవారిపల్లి పలు గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనముగా నిర్వహించారు. చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో వెలసిన అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ నిర్వహకుల ఆధ్వర్యంలో ఉదయము విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు. స్వామివారిని అర్చకులు వివిధ రకాల పూలు మరియు తమలపాకులతో ప్రత్యేక అలంకరణ చేసి రుద్ర సూక్తమ,ఫల పంచామృతాలు, ద్రవ్యాలతో విశేష అభిషేకాలు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుండే చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ఆవరణమంతా భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి, తోట వెంకటేశ్వర్లు, సంగిశెట్టి పేరయ్య, మహేంద్ర బోయిన మహేంద్ర, కదిరి నరసింహ, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు. అలాగే కోవిలంపాడు గ్రామములో వెలసిన ఆంజనేయస్వామి విగ్రహం వద్ద పాపిజెన్ని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పాపిజెన్ని కుటుంబసభ్యులు, గోను చంద్రశేఖర్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, ఆమడసాని కేశవరెడ్డి, పాలపర్తి నారాయణరావు, విద్యా కమిటీ చైర్మన్ సందలూరి బాలకాశయ్య, సోడా ఆదినారాయణ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్డుల పంపిణీ

### భోగినేని కాశీ రావు
### నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్



సీతారాంపురం పెన్ పవర్-మే 22

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్న నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ బోగినేని కాశి రావు గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈరోజు సీతారామపురంలో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గోగినేని కాశీ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 4 వేల మంది సభ్యత్వ నమోదు కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . సభ్యత్వ నమోదు జిల్లాలో ఉదయగిరి నియోజకవర్గం మూడో స్థానంలో నిలిచిందన్నారు.. క్రియాశీల సభ్యత్వం ఉన్నవారికి ఐదు లక్షల బీమా. 50 వేలు ప్రమాద బీమా కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అధినేత పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీ కలిగిన నాయకుడని నిస్వార్ధంగా ప్రజల కోసం ఆయన చేస్తున్న కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు భోగినేని కాశీరత్తయ్య గాంధీ. నాగేంద్ర వెంకటేశ్వర్లు. కొత్త జగదీష్. తోట నవీన్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి కుటుంబ సభ్యుల వైద్య సహాయం కోసం ఎల్ ఓ సి అందించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 22

కొణిజేడు బస్టాండ్ సమీపంలో నివసిస్తున్న బుగతా వెంకట పద్మావతి కుటుంబసభ్యులకు చెవి ఆపరేషన్ వైద్య నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 5లక్షలా 50 వేల రూపాయలు ఎల్‌ఓసీ ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెవి ఆపరేషన్ కొరకు ఎల్‌ఓసీ మంజూరుకు సహకరించిన 29వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర-వరలక్ష్మి లకు పద్మావతి కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.



# పండ్లను రసాయనాలతో మాగిస్తే చర్యలు





**చీరాల, పెన్ పవర్,మే 22**

చీరాలలో పండ్ల మార్కెట్లో ఫుడ్ సేఫ్టి అధికారులు అకస్మిక తనిఖీలు నిర్వహించారు.పండ్ల మార్కెట్ లోని హౌల్ సెల్,తోపుడు బండ్ల పండ్ల దుకాణలలో, ఫుడ్ సెఫ్టి అధికారులు తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల లో యాపిల్స్, అరటి, మామిడి కాయల నుండి శాంపిల్స్ సేకరించారు.పండ్లు మాగబెట్టేందుకు తాజాగా ఉండేందుకు ప్రజలకు హనికల్గించే కార్బేడ్, ఏతిలిక్, వ్యాక్స్ వంటి రసాయనాయలు, కెమికల్స్ వాడుతున్నారన సమాచారంతో తనిఖీలు నిర్వహించమని పండ్లపై సేకరించిన శాంపిల్స్ ను ల్యాబ్ పంపామని వచ్చిన ఫలితాలు ఆధారంగా పండ్ల దుకాణ యజమానులపై చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ తెలిపారు.

## పచ్చి రొట్ట విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోండి. నూరున్నిసా.!



స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 22:

రెండు రోజుల్లో జీలుగా, పిల్లి పెసర విత్తనాలు అందుబాటులోకి రానున్నాయని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పెడన ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారిణి నూరున్నిసా కోరారు. ఇందుకోసం రైతులకు కావలసిన విత్తనాలను ఇప్పటికే పిల్లి పెసర 170 క్వింటాళ్లు, జీలుగా 170 ప్రతిపాదన పంపించినట్లు ఆమె తెలిపారు. మండల పరిధిలో సుమారు 8312 హెక్టార్ల వరి పంట సాగు అవుతుంది. ఇందుకోసం 2,178 క్వింటాళ్లు పచ్చిరొట్ట విత్తనాలు మన మండలానికి అవసరమని అన్నారు. అందుకోసం కావలసిన పచ్చిరొట్ట విత్తనాల ప్రతిపాదనను పంపించినట్లు ఆమె తెలిపారు. ఒక్కో ఎకరానికి 10 కేజీల చొప్పున 5 ఎకరాలకు ఈ విత్తనాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. అయితే ఈ విత్తనాలు ఒక కేజీ రూ. 123 ఉండగా అందులో 50% సబ్సిడీ గాను రూ. 65 చెల్లించి ఈ విత్తనాలను రైతులు కొనుగోలు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

## మేమున్నాం సేవా సంస్థ సేవలు అభినందనీయం : ఎమ్మార్వో అనిల్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 22:**



మేమున్నాం సేవా సంస్థ సేవలు అభినందనీయమని పెడన మండల తహసిల్దార్ కూనపరెడ్డి అనిల్ కుమార్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో 5 వార్డు లో నివాసం ఉంటున్న ( హార్ట్ ఎన్లర్జ్ ) గుండె సమస్యతో బాధపడుతున్న బోదాసు అనూష కి వైద్యం కొరకు బెంగళూరు ప్రయాణ మరియు ఇతర ఖర్చుల కొరకు 10,000 రూపాయల నగదు, పచారి సరుకులు, పండ్లు గురువారం ఎమ్మార్వో అనిల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మందులు కూడా కొనలేని ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న అనూష భర్త సహాయం కొరకు మేమున్నాం సేవా సంస్థను ఆశ్రయించగా వీణం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆమెకు రేషన్ కార్డు మరియు ఆరోగ్యశ్రీ కార్డు లేదని తెలిసి సంబంధిత అధికారులు సహాయంతో ఆరోగ్య మిత్ర బెంగళూరు వైద్యాధికారులతో మాట్లాడి సహాయం కోరగా వారు వైదేహి ఆసుపత్రిలో గుండె మార్పిడి వైద్యం కొరకు సిఫారసు చేస్తామని అవసరమైన అనుమతులు పేషెంట్ తరపున తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనూష కి సోమవారం ట్రీట్మెంట్ కొరకు బెంగళూరు రావాలని వైద్యులు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సింగరాజు ప్రకాష్ రావు, కొలుకుల శ్యామసుందరావు, మేడక. కిషోర్, కమల్ భాషా, నల్ల సాయిబాబు, పట్టిసపు పవన్ కళ్యాణ్, పిచ్చుక విజయ్, ఉమ్మి టి లింగేశ్వరరావు , అతా వుల్లా వల్ల తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడు పవన్ కళ్యాణ్

**పెన్ పవర్ తెలుగు దినపత్రిక గుంటూరు ఇంచార్జ్**



**గుంటూరు, పెన్ పవర్, మే 22**

దేశం పట్ల భక్తి , సమాజం పట్ల బాధ్యత, ప్రజలపై ప్రేమ కలిగి భవిష్యత్ తరాల బంగారు భవిత కోసం తనను తాను అంకితం చేసుకున్న పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పురుడుపోసుకున్న జనసేన పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం ప్రతీ ఒక్కరికీ గర్వకారణమని జనసేన అగ్రనేత , రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నాలుగు వందలు చేసిన సందర్భంగా జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరిని అయన అభినందించారు. పవన్ కళ్యాణ్ మేధోమథనం నుంచి ఏర్పడ్డ జనసేన సిద్ధాంతాలు ప్రజల్ని ఎంతగానో ఆలోచింప చేస్తున్నాయన్నారు. ఒక మూసలో కొట్టుకుపోతున్న రాజకీయాల్లో సమూల మార్పు తీసుకురావాలని మొదలైన జనసేన ప్రస్థానం నేడు దేశ రాజకీయాల్లోనూ తన ప్రభావాన్ని చూపించటం తెలుగుజాతికి గర్వకారణమన్నారు. నీతి , నిజాయితీ, నిబద్ధతలకు నిలువెత్తు రూపమైన పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలూ , తన భావజాలం నచ్చి తన వెంట నడిచే కార్యకర్తలను వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకునే గొప్ప నేత పవన్ కళ్యాణ్ అన్నారు. దేశంలో ఏ పార్టీలో లేని విధంగా పార్టీ సభ్యత్వ నమోదుతో ఐదు లక్షల ప్రమాద భీమా పాలసీని తెచ్చిన పార్టీ ఒక్క జనసేనదేనంటూ పేర్కొన్నారు. గత వైసీపీ దుర్మార్గాలను క్షేత్రస్థాయిలో ధీటుగా ఎదుర్కుంటూ పార్టీ శ్రేణులు చేసిన పోరాటాలను ప్రజలెప్పటికి మరచిపోరన్నారు. కూటమి విజయంలో క్రియాశీలక సభ్యుల కృషి వెలకట్టలేనిదంటూ జనసైనికుల్ని , వీర మహిళల్ని నాదెండ్ల మనోహర్ ప్రశంసించారు.

## కొమరోలులో ఘనంగా విజయాంజనేయస్వామి జయంతి వేడుకలు ప్రారంభం

**గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు.**

**ఉదయం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ.**

**మధ్యాహ్నం అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహణ.**




**కొమరోలు పెన్ పవర్ మే 22**

కొమరోలు లోని ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం నుంచి విజయ ఆంజనేయస్వామి జయంతి వేడుకలు ఆలయ ధర్మకర్త మానుకొండు విజయ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆ సందర్భంగా ఆలయాన్ని పరిసర ప్రాంతాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. దీనితో ఆలయం ఆలయ ప్రాంగణం శోభాయమానంగా మారింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు .మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు .ఆంజనేయస్వామి జయంతి వేడుకలలో పాల్గొనేందుకు కొమరోలు పట్టణంతోపాటు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆంజనేయస్వామి ఆలయ నాలుగు రోడ్ల కూడలి భక్తులతో నిండి కిటకిటలాడింది. శుక్రవారం కూడా పూజ కార్యక్రమాలు నిర్వహించి, సాయంత్రం శోభాయాత్ర నిర్వహించనున్నట్లుగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**వెయ్యి పింఛను పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టింది**

**పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటోలు వేసి భూములు కొట్టేసే కుట్ర**

**కూటమి ప్రభుత్వంలో పింఛన్ల కోసమే 33 వేల కోట్లు**

**అత్యధిక డిఎస్సీలు నిర్వహించిన ఘనత టీడీపి కె చెందుతుంది**





**పెన్ పవర్, మే 22, అద్దంకి**

అభివృద్ధి, సంక్షేమం రెండూ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన అద్దంకిలోని కామేపల్లి కళ్యాణ మండపంలోగురువారం జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడారు. టీడీపీ వచ్చిన తరువాతే ప్రపంచవ్యాప్తంగా తెలుగోడి గొప్పతనం తెలిసిందని భావోద్వేగంగా ప్రసంగించారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో రాష్ట్రం నష్టపోయిన తీరును వివరించారు. వెయ్యి రూపాయిల పింఛను పెంచడానికి ఐదేళ్లు తీసుకున్న జగన్ మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. తాతలు, తండ్రులు ఇచ్చిన భూమి పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజముద్రను తీసేసి తన ఫొటో వేయించుకుని భూములు కొట్టేసే కుట్ర జగన్ రెడ్డి చేశాడని ఆరోపించారు. ప్రభుత్వ భూమి కనబడితే వదలని వైసీపీ నేత కేవలం ఒక్క విశాఖ పరిధిలోనే 12,000 ఎకరాలను తన అనుయాయల పేరు మీద బదలాయించాడని మంత్రి విమర్శించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ఉన్నా పేదలకు సహాయం చేయడానికి కూడా మనస్కరించని వ్యక్తి గత వైసీపీ సీఎం అని ఎద్దేవా చేశారు. ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ పాలనతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు.

**అత్యధిక సార్లు డిఎస్సీ నిర్వహించింది టీడీపీనే**

కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేని వైసీపీ నేతలు సోషల్ మీడియాతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. ఒక్క సంతకంతో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల 3 వేల పింఛన్ ను 4 వేలు దివ్యాంగుల మూడు వేల నుంచి 6 వేలకి పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని గుర్తు చేశారు. అదే విధంగా గుండె మార్పిడి చికిత్సతో పాటు లివర్, కిడ్నీ వ్యాధితో డయాలసిస్ చేయించుకుంటూ తీవ్ర అనారోగ్యంతో బాధ పడే వారికి ఒకేసారి 5 వేల నుంచి10 వేలు, పూర్తి అంగవైకల్యం, శాశ్వతంగా మంచానికే పరిమితమైన వారికి 5 వేల నుంచి 15 వేలకు పెంచారన్నారు. మూడు ఉచిత సిలిండర్ల డబ్బును లబ్ధిదారుల అకౌంట్లలోకి జమ చేయాలని తాజాగా జరిగిన మంత్రి వర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు నిర్ణయించారని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా అత్యధికంగా 8 సార్లు డిఎస్సీ నిర్వహించి వేలాది టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేకతని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. సంక్షేమ పెన్షన్ల కోసమే ఏడాదికి 33 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనని ఆయన తెలిపారు. ఎప్పుడు అధికారం వచ్చినా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ఆలోచించేది నారా చంద్రబాబు నాయుడు అయితే అధికారం ఎప్పుడు వచ్చినా రాష్ట్ర సంపదను దోచుకునేది వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. 16,500 టీచర్ పోస్టుల భర్తీతో పాటు తల్లికి వందనం, రైతులకు సహాయాన్ని కూడా అతి త్వరలోనే అందిస్తామని మంత్రి ప్రకటించారు. అదే విధంగా ప్రతి ఏడాదీ ఎన్టీఆర్ జయంతి రోజు మహానాడు జరుపు కోవడం ఆనవాయితీ గా వస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కార్యకర్త చంద్రయ్యను పార్టీ మారనందుకు అతి దారుణంగా హత్య చేశారని చెప్పారు. కూటమి అధికారం చేపట్టగానే చంద్రయ్య కుటుంబంలోని వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ తన నిబద్ధతను, కార్యకర్తలపై తన ప్రేమను మరోసారి అందరికీ గుర్తు చేసిందన్నారు.

**తెలుగోడి ఆత్మగౌరవం నుంచి పుట్టిందే తెలుగుదేశం**

తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం స్వర్గీయ ఎన్టీ రామారావు పెట్టిన తెలుగుదేశం పార్టీ 40 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా మారిందని మంత్రి గొట్టిపాటి రవి గుర్తు చేశారు. అందరూ జొన్న అన్నం తినే సమయంలో తెలుగు ప్రజలందరూ వరి అన్నం తినాలన్న ఆశయంతో 2 రూపాయల కిలో బియ్యం పథకాన్ని ఎన్టీఆర్ ప్రవేశ పెట్టారని తెలిపారు. అదే విధంగా తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పక్క గృహ నిర్మాణ పథకం, సంక్షేమ వసతి గృహాల ఏర్పాటు, బాలికల కోసం ప్రత్యేక విద్యాలయాల ఏర్పాటు వంటి ఆదర్శ పథకాలు దేశంలోని ఎన్నో రాష్ట్రాలు ఇప్పటికీ అమలు చేస్తున్నాయని మంత్రి చెప్పారు. అదే విధంగా నారా చంద్రబాబు నాయుడు ప్రజలందరినీ ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సాఫ్ట్ వేర్ రంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. గోదావరి నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు అందించడం, నాగార్జున సాగర్ జలాలను ప్రకాశం, రాయలసీమకు తేవడం వంటి వాటి ద్వారా నదుల అనుసంధానం చేసిన మొదటి ముఖ్యమంత్రి దేశంలో చంద్రబాబు ఒక్కరే అన్నారు. త్వరలో 80 వేల కోట్లతో ఏర్పాటు చేయబోయే బనకచర్ల ప్రాజెక్టుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సస్యశ్యామలం అవుతాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు బాకీ ఉన్న 2 వేల కోట్ల రూపాయలు ధాన్యం బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు.

**బాధ్యత తెలిసిన కూటమి ప్రభుత్వం.**

వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో గతుకులు, శిథిలమైన రోడ్లతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అద్దంకి నియోజక వర్గ పరిధిలోనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో సుమారు 40 కోట్ల రూపాయలతో నిధులతో కొత్త రోడ్ల నిర్మాణంతో పాటు శిథిలమైన రోడ్లకు మరమత్తులు కూడా ప్రారంభించామని తెలిపారు. అదే విధంగా సీఎంఆర్ఎఫ్ పథకంతో అద్దంకి నియోజకవర్గంలోనే గడిచిన 11 నెలల కాలంలో 8 కోట్లను లబ్ధిదారులకు అందజేశామని ఆయన ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఇదే విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతకు నిదర్శనమే కూటమి పాలన అన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా కోటికి పైగా సభ్యత్వం ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం బీమా సౌకర్యం కల్పించిందన్నారు. ప్రమాద బాధితులకు 5 లక్షల రూపాయలు అందించడంతో పాటు ప్రమాదవశాత్తు మరణించిన నేతలు, కార్యకర్తల పిల్లలకు ఎన్టీఆర్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను తెలుగుదేశం పార్టీ ఉచితంగానే అందిస్తుందని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. కార్యక్రమంలో బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు నాగినేని రామకృష్ణ, నాయకులు చింతా రామారావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, చేవూరి వాసు రెడ్డి, నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏం.డీ.యు వాహనాలు రద్దు చేయడం తగదు

### పేదలకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలి

### బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్



**కందుకూరు పెన్ పవర్, మే 22:**

పేదల సంక్షేమాన్ని అడ్డుకోవడంలో భాగంగానే ఎం.డీ.యు వాహనాలు రద్దు చేయడం జరిగినదని మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇంటి వద్దనే రేషన్ అందించాలని మంచి సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ఎం.డీ.యు వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పేదలకు వైఎస్ జగన్ చేసిన ప్రతి మంచిని తుడిచివేయాలనే లక్ష్యంతోనే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఏమాత్రం ప్రయత్నం చేయటం లేదని తీవ్రంగా విమర్శించారు. ఎం.డీ.యు వ్యవస్థ ద్వారా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి దొరికింది. కూటమి కుట్రపూరితంగా తమ ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఎం.డీ.యు ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి అందరికీ తెలుసు అని అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 10,000 కుటుంబాలు రోడ్డున పడతాయి. పేదలకు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులను అందించే చౌక దుకాణాలు మాదిరిగా ఉన్న ఎం.డీ.యు వ్యవస్థను రద్దు చేయడం ద్వారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల ముందరి అన్నం గిన్నెను లాగేసుకున్నట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన రేషన్ పంపిణీ వాహనాలను నిలిపివేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం అత్యంత దారుణమైనది అని అన్నారు. పేద ప్రజలు పనులు మానుకొని రేషన్ దుకాణాలకు వెళ్లి రేషన్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురిస్తుందని అన్నారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్లను తొలగించి లక్షలాదిమంది కుటుంబాలను కూడా వీధిన పడేసింది, విరే కాదు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఉన్న సహాయకులను కూడా తొలగించి వారి జీవనాధారం లేకుండా చేసింది అని అన్నారు. అంతేకాదు సచివాలయం వ్యవస్థను నిర్వీర్యం చేసేలా అందులో ఉన్న ఉద్యోగులను కూడా రేషనలైజేషన్ పేరుతో కుదించింది. మేం అధికారంలోకి రాగానే లక్షల ఉద్యోగాలంటూ ఓట్లు దండుకుని తీరా ఇప్పుడు ఉన్న ఉద్యోగులు పొట్ట కొట్టడం అత్యంత దారుణం అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రతి మంచి ప్రజలకు నిత్యం ఎక్కడ గుర్తు ఉంటుందోనని చంద్రబాబు నాయుడి కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా ప్రవర్తిస్తుంది అని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎం.డీ.యు వాహనాలను నిలిపివేయటాన్ని వెనక్కి తీసుకోవాలని మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు.

# శోభాయమానంగా హనుమాన్ శోభాయాత్ర

**కందుకూరు పెన్ పవర్, మే 22**

పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయమానంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ దళ్,కందుకూరు ఆర్ఎస్ఎస్ ఖండ సంఘచాలక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. కందుకూరు అంకమ్మ దేవాలయం వద్ద ఉన్న బజరంగి సెంటర్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్, వెంకటనారాయణ బజార్, పోతురాజు మిట్ట, పామూరు సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదగా బజరంగ్ సెంటర్ వరకు మోటార్ సైకిల్ తో శోభాయమానంగా సాగింది. దారి మధ్యలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, అమరజీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బజరంగీ సెంటర్ ఆంజనేయస్వామి ఆలయ నిర్వాహకులు కళ్యాణ్ మిత్ర బృందం, హిందువులు, హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# శ్రీ సంస్కృతి స్కూల్‌లో మెరిట్ స్కాలర్ షిప్ టెస్టు బహుమతుల ప్రధానోత్సవం







**కందుకూరు పెన్ పవర్, మే 23**

పట్టణంలోని గుర్రంవారిపాలెం లోని శ్రీ సంస్కృతి స్కూల్ వారి ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించారు. ఈ మెరిట్ స్కాలర్ షిప్ టెస్టు లో (1 వ తరగతి నుండి 9 వ తరగతి) ఉత్తమ ఫలితాలు సాధించిన కందుకూరు, పరిసర ప్రాంతాలలో ని 27 మంది విద్యార్దినీ విద్యార్థులకు కోర్సు ఫీజు పూర్తి ఉచితంగా ఇచ్చి ప్రశంసా పత్రాలను చైర్మన్ కొంకా చంద్రశేఖర్ అందజేసి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

అంతేగాక( 1 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు) ప్రధమ బహుమతి పొందిన వారికి – ట్యాబు,ద్వితీయ బహుమతి పొందిన వారికి – ఫోన్,మూడవ బహుమతి పొందిన వారికి – స్మార్ట్ వాచ్ ప్రధానం చేసారు.ఈ సందర్భంగా చైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మక భావాలను వెలికి తీసే ప్రయత్నంగా జరిగిన టాలెంట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో బహుమతులను సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందించి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

**టాలెంట్ టెస్ట్ లో విజేతలు**

1వ తరగతి ప్రధమ బహుమతి సైరా భాను (కందుకూరు),

ద్వితీయ బహుమతి హస్మి ( కందుకూరు),తృతీయ బహుమతి గౌతమ్ రెడ్డి (కందుకూరు),

2వ తరగతి

ప్రధమ బహుమతి భరత్ వర్ష్ (పోకూరు),ద్వితీయ బహుమతి విజయ వైష్ణవి (వి.ఆర్. కోట),

తృతీయబహుమతి – అస ఫరూక్ ( కందుకూరు),

3వ తరగతి ప్రధమ బహుమతి సిరాఫ్ మెజిస్టి (కందుకూరు),

ద్వితీయ బహుమతి దివ్య (పొన్నలూరు),తృతీయ బహుమతి సింధ్రా (కందుకూరు),

4 వ తరగతి ప్రధమ బహుమతి రిత్విక్ (సింగరాయకొండ),

ద్వితీయ బహుమతి హరిప్రియ ( గుడ్లూరు ),తృతీయ బహుమతి జితా మన్యు (కందుకూరు),

5వ తరగతి ప్రధమ బహుమతి సమీర్ (కందుకూరు), ద్వితీయ బహుమతి శ్రీరామ్ (శాఖవరం),

తృతీయ బహుమతి – మైథిలి (పోకూరు), 6 వ తరగతి

ప్రధమ బహుమతి – కార్తీక్ (లింగసముద్రం),ద్వితీయ బహుమతి అభినయ్ (కందుకూరు)తృతీయ బహుమతి మోక్షిత్ (కందుకూరు),

7వ తరగతి ప్రధమ బహుమతి నిమ్రా (కందుకూరు),ద్వితీయ బహుమతి – అక్షయ్ (కందుకూరు),

తృతీయ బహుమతి మణి దీప్ (కందుకూరు),

8వ తరగతి ప్రధమ బహుమతి రిషికేష్ (కందుకూరు),ద్వితీయ బహుమతి వినయ్ చంద్ ( కందుకూరు),తృతీయ బహుమతి గౌతమ్( పై రెడ్డి పాలెం),9వ తరగతి

ప్రధమ బహుమతి భవ్య ( కందుకూరు), ద్వితీయ బహుమతి సహస్ర (కందుకూరు),

తృతీయ బహుమతి అభిషేక్ (కందుకూరు) బహుమతులు అందజేశారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఇంటూరి









**కందుకూరు పెన్ పవర్, మే 22:**

హనుమాన్ జయంతి సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గం లోని పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని రజక పాలెం, అంకమ్మ గుడి వద్ద ఉన్న భజరంగ్ సర్కిల్, వలేటివారిపాలెం, పోలినేనిపాలెం గ్రామాలలోని ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జయంతి వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యే కు ఆయా ఆలయాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట వలేటివారిపాలెం టిడిపి మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, పట్టణ అధ్యక్షులు దామ మల్లేశ్వరరావు,డాక్టర్ తన్నీరు మల్లికార్జున, కళ్యాణ్, చిలకపాటి మధుబాబు చుండూరి శ్రీను, చీదెళ్ల వేణుగోపాల్, చెక్క వెంకట కేశవ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం భాయి భాయ్

## హనుమాన్ శోభాయాత్రలో ఒక్కటై









**కందుకూరు పెన్ పవర్, మే 22**

పట్టణంలో హిందూ ముస్లిం భాయి భాయి అనే పదానికి సార్థకతను కలిగించారు. హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ జరిగింది. ర్యాలీ జరిగే సమయాన మార్గ మధ్యలో పెద్ద దర్గా వద్ద ముస్లిం పెద్దలు హిందువులకు మంచినీళ్లు బాటిల్లు అందజేశారు. అందరూ సోదర భావంతో భాయ్ సోదర అనుకుంటూ ఒకరిని ఒకరు పలకరించుకుంటూ హిందూ ముస్లింల మధ్య ఉన్న ఐక్యతను చూపించారు. ఈ ఆసక్తికరమైన సన్నివేశం చూపరులను ఆకట్టుకుంటుంది. హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ అంకమ్మ దేవాలయం దగ్గరలో ఉన్న భజరంగ్ సర్కిల్ నుండి మొదలై పట్టణ పురవీధులలో తిరిగి రజకపాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద ముగిసింది. శోభాయాత్ర ర్యాలీ శోభాయమానంగా జరగటంతో నిర్వాహకులు కళ్యాణ్ అండ్ బృందం ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమ ముఖ్య అతిథి హరిణి వైద్యశాల డాక్టర్ మల్లికార్జున, మరియు చక్కా కేశవరావు, బెజవాడ ప్రసాద్, ఘట్టమనేని హరిబాబు, సుభాని, గఫూర్, ముత్తహార్, సలీమ్, బలరామకృష్ణ, చీదెళ్ళ వేణు, మురారి శెట్టి సుదీర్, కిషోర్, అల్లూరయ్య, ఇస్కాల మధు, తిరుపాలు, రామకృష్ణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు భూమిపూజ

### పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, మే 22**

పట్టణ పరిధిలోని దివివారిపాలెం గ్రామంలో 220 కె.వి సబ్ స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న 100 ఎం వి ఏ సామర్థ్యంతో కూడిన నూతన ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణానికి గురువారం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఎమ్మెల్యేమాట్లాడుతూ ఇలాంటి 100 ఎం వి ఏ అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతంలోని విద్యుత్ సరఫరా మరింత నాణ్యతగా, నిరవధికంగా అందించవచ్చునని తెలిపారు. రాబోయే రోజుల్లో పరిశ్రమలు, వ్యవసాయ పనులకు, గృహ వినియోగానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయటానికి ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ఉపయోగపడుతుందని తెలియజేశారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి విద్యుత్ అధికారులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్ అమీన్, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, సివిల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధీర్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, 220 కెవి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవితేజ పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య దివివారిపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి నేతలు, మహిళలు పాల్గొన్నారు.

# రేపు అంకమ్మ తల్లి ఆలయంలో షాపులకు వేలంపాటలు

కందుకూరు పెన్ పవర్, మే 22: పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం నందు 24 న జరగబోవు షాపులు యొక్క వేలం పాటలు యధావిధిగా జరుగును అని శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ఈవో కార్తీక్ తెలిపారు. దయచేసి వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఎటువంటి వదంతులు నమ్మవద్దని తెలిపారు .వేలం పాటలు దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా జరపబడుచున్నది కావున పాటలో పాల్గొని తలచిన వారు ఏ విధమైన వదంతులు నమ్మి అపోహలకు పోవద్దని తెలియజేశారు. ఈ వేలం పాటలన్నీ నిష్పక్షపాతంగా జరపబడును, కావున కందుకూరు ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛందంగా వేలంపాటలో పాల్గొనవచ్చును అని తెలిపారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న

# ఆంజనేయుని ఆరాధనతో సకల శుభాలు: మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 22 :**
ఆపద్బాంధవుడైన హనుమంతుని మనసారా నమ్మి కొలిచే వారికి ఎలాంటి కష్టాలు, సమస్యలు ఉండవని, ఆంజనేయుని ఆరాధనతో సకల శుభాలు కలుగుతాయని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పురుషోత్తమపట్నం ప్రసన్నాంజ నేయస్వామి, 6వ వార్డులోని ఆంజనేయస్వామి ఆలయాల్లో జరిగిన ప్రత్యేకపూజల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. 6వ వార్డు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజల్లో పాల్గొన్న అనంతరం అన్నదానాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. వైశాఖమాసంలో వచ్చే హనుమాన్ జయంతి ఎంతో విశిష్టమైనదని, అజేయశక్తికి, అపార భక్తికి ప్రతిరూపమైన ఆంజనేయుని అనుగ్రహం ఉంటే అన్ని సమస్యలు తీరిపోతాయని ప్రత్తిపాటి చెప్పారు. మతాలకు అతీతంగా ఆంజనేయుని పూజించడం గొప్ప శుభపరిణామమన్నారు. ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరగాలని ఆ రామభక్తుని వేడుకున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు జవ్వాజి మధన్ మోహన్, బ్రహ్మానందం, బత్తినేని శ్రీనివాసరావు, తోట సత్యం, తోట బ్రాహ్మస్వాములు, ఏలూరి తిరుపతయ్య, అరె మల్లి, టీడీపీ నాయకులు, తదితరులున్నారు.

## "స్వరనీరాజనం" ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల మే 22 (పెన్ పవర్ )**
మాచర్ల న్యూస్: గాన గంధర్వుడు డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతిని పురస్కరించుకొని జూన్ 1వ తేదీన ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణమండపంనందు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగే తెలుగు సినిమా పాటల పోటీల స్వరనీరాజనం ఆహ్వాన పత్రికను స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ బాలు పేరుతో కళాపరిషత్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కళా పరిషత్ పేరుతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళా పరిషత్ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తి, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రటరీ పులుసు శ్రీనివాస రెడ్డి,ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు,గట్ల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసన్ నిర్వహించనున్నారు.

## జాతీయస్థాయికి ఎంపికైన ఊషు క్రీడాకారులను అభినందించిన :మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 22 :**
చిలకలూరిపేట: పట్టణములోనీ సి.ఆర్ క్లబ్ నందు నడుపబడుతున్న న్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఊషు పోటీల్లో విజేతలుగా నిలిచి జూన్ నెలలో జైపూర్లో జరగనున్న జాతీయస్థాయికి ఉషు పోటీలకు ఎంపికయిన విద్యార్థులను శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభినందించారు. ప్రతి తల్లిదండ్రులు మార్షల్ ఆర్ట్స్ గురించి తెలుసుకొని విద్యార్థినీ విద్యార్థులు సెల్ఫ్ డిఫన్స్ లో అలాగే ప్రభుత్వంచే గుర్తించబడిన ఆటల పోటీల్లో పాల్గొనే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. ఏ.పి డిప్యూటి సి.యం పవన్ కళ్యాణ్ కూడా అనేక సందర్భాల్లో ఆడపిల్లలపై ఈ సమాజంలో జరుగుతున్న దాడుల నుండి రక్షణ కొరకు ఆడపిల్లలకు, మహిళలకు కుంగ్ ఫు , కరాటే, ఉషు విద్యలు నేర్పించాలని సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే మన చిలకలూరిపేట పట్టణంలో ప్రభుత్వంచే గుర్తించబడినటువంటి ఊషు క్రీడను మన పల్నాడు జిల్లా తరుపున మన స్థానిక సి.ఆర్ క్లబ్ నందు నేర్పిస్తున్న న్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ మాస్టర్స్. వీరు ఉచితముగా మార్షల్ ఆర్ట్స్ లో 9 సవత్సరములుగా శిక్షణ ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం, విరిని ప్రోత్సహించి, అందరిస్తున్న న్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ గౌరవ అధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్యని అభినందించారు అలాగూనే జాతీయ స్థాయికి వెళుతున్న బత్తుల విక్రమ్, పాలపాటి నాగరాజు, షేక్ రబ్బాని,యు.మ్ దుర్గ ప్రసాద్, బత్తుల అభి, షేక్.తన్వీర్,జి.గగన్...విద్యార్థులకు స్టేట్ మెడల్స్ అందజేశి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చీఫ్ యస్.కె.దరియా వలి, మాస్టర్ యడ్ల సురేష్,కుర్చేటి బ్రహ్మయ్య, కాకి ప్రసాద్, బ్లాక్ బెల్టర్సుకేత్, ఖమ్రుద్దీన్,పాల్గొన్నారు.

# నూతన ఫీడర్ బ్రేకర్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**వేటపాలెం,పెన్ పవర్,మే 22**
వేటపాలెం మండలం పందిళ్లపల్లి విద్యుత్ ఉపకేంద్రములో కొత్తగా నిర్మించిన ఫీడర్ బ్రేకర్ ను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ పందిళ్లపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో గత కొంత కాలంగా పనిచేయనటువంటి ఫీడర్ బ్రేకర్ స్థానంలో నూతన ఫీడర్ బ్రేకర్ ను 11 లక్షల రూపాయలతో నిర్మించి ప్రారంభించడం జరిగింది. బ్రేకర్ పాడైపోవడం వల్ల పందిళ్ళపల్లి గ్రామమునకు రామన్నపేట విద్యుత్ ఉపకేంద్రం నుంచి విద్యుత్ సరఫరా చేయడం జరిగింది. దీనివలన పందిళ్ళపల్లి గ్రామ ప్రజలకు విద్యుత్ సరఫరా లో హెచ్చుతగ్గులు ఎక్కువగా ఉండేవి. ఈ సమస్యను మా దృష్టికి తెచ్చిన వెంటనే విద్యుత్ పై అధికారులతో మాట్లాడి మూడు రోజుల్లోనే నూతన బ్రేకర్ ను శాంక్షన్ చేపించడం జరిగింది. అలాగే విద్యుత్ ఉపకేంద్రం నందు బ్రేకర్ ను ప్రారంభించడం జరిగింది. దీనివలన పందిళ్ళపల్లి గ్రామ ప్రజలకు విద్యుత్ నిరంతరాయం గా ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా చీరాల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు దాదాపు 16 వేల మందికి సోలార్ ప్యానల్స్ ను రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా నిర్మించడం జరుగుతుంది అని తెలిపినారు. చీరాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే జాన్ థామస్ మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ యోజన స్కీం లో భాగంగా ప్రతి ఒక్కరు తమ తమ రూఫ్ టాప్ మీద సోలార్ ప్యానల్స్ ను నిర్మించి స్వయంగా వారే విద్యుత్ ఉత్పత్తి చేసుకొనవచ్చును. ఉత్పత్తి చేసుకొని వారి వారి విద్యుత్ బిల్లును తగ్గించుకొనవచ్చును. దీని గాను సెంట్రల్ గవర్నమెంట్ సబ్సిడీ రూపంలో ఒక కిలోవాటికి 30 వేల రూపాయలు రెండు కిలోవాట్లకు 60 వేల రూపాయలు మూడు కిలోవాట్లకు మరియు ఆ పైన బిగించుకునే వారికి 78 వేల రూపాయలు సబ్సిడీ రూపంలో అందించబడుతుంది. కావున చీరాల నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే జాన్ థామస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శ్రీనివాసరావు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి భాస్కరరావు విద్యుత్ సిబ్బంది మరియు పందిళ్ళపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**వేటపాలెం, పెన్ పవర్, మే 22**
మండల పరిధి లోని చెన్నకేశవ స్వామి దేవస్థానంలో వేంచేసి ఉన్న సువర్చల వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఆలయ పూజారి హనుమాచార్యులు ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లలితా కామేశ్వర భక్త బృందం వారిచే హనుమాన్ చాలీసా పారాయణం 108 సార్లు నిర్వహించారు. శ్రీ సువర్చల వీరాంజనేయ స్వామి శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి దర్శించుకొని ప్రత్యేక పూజలు, శాంతి కళ్యాణంలో పాల్గొన్నారు.

# దివిసీమకు ఖ్యాతి తెచ్చిన వేటూరి

### ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా వేటూరి వర్ధంతి.
### వేటూరికి గాయకుల స్వర నీరాజనం.
### నివాళులు అర్పించిన సంగీత, నృత్య అభ్యాసకులు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 22:**
దివిసీమకు ఖ్యాతి తెచ్చిన గొప్ప సినీ పాటల రచయిత వేటూరి సుందర రామ్మూర్తి అని నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి అన్నారు. గురువారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయం ఆధ్వర్యంలో గాంధీ క్షేత్రం సభా వేదికపై వేటూరి వర్ధంతి సందర్భంగా స్వర నీరాజనం నిర్వహించారు. ప్రముఖ గాయకులు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్ వేటూరి పాటలు ఆలపించి అంజలి ఘటించారు. వేటూరి చిత్రపటానికి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. వెంకటస్వామి మాట్లాడుతూ మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లికి చెందిన వేటూరి తెలుగు సినీ వినీలాకాశంలో కాంతులు వెదజల్లే అద్భుతమైన గీతాలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ క్షేత్రం – ఈశ్వర్ అకాడమీ సంగీత, నృత్య, సాహస విద్యా అభ్యాసకులు వేటూరికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, కర్రసాము అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సింహాద్రి పవన్, ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, కూటమి నాయకులు యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), గరికపాటి శ్రీనివాసరావు, కొండవీటి పాండురంగారావు, కాగిత రామారావు, గరికపాటి హరిబాబు, కొట్టె విజయ్, రేపల్లె మాధవ, గాలం శ్రీను, అకాడమీ నిర్వాహకులు ఈశ్వర్, విశ్వ పాల్గొన్నారు.

## శనివారం జరిగే రక్తదాన శిబిరంలో పాల్గొనాలి

### తహశీల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 22 :**
చిలకలూరిపేట : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని రెడ్క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, చిలకలూరిపేట తహశీల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ తేదీలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రెడ్క్రాస్ సంస్థ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ వారి పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి సమయాలలో రక్తదానం చేయడం ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చన్నారు.

# ముద్ర లోన్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చీరాల, పెన్ పవర్, మే 22**
చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముద్ర లోన్ బెనిఫిషరీ 66 మెంబర్స్ కి రూ 96,75,000/- అందజేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య , ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ ఏడి నాగమల్లేశ్వరరావు బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ ఏపిఎం మధుగారు ఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరభద్రయ్య మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి స్థానం

# ఎవరికి దక్కేనో...

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, మే,22:**
రాజకీయ చదరంగంలో కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం ఒక సంచలనం గానే తెరమీదకు వస్తుంది. అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి టిడిపి ఇన్చార్జ్ నియామకం ఒక ప్రతిష్టాత్మకంగా మారడంతో రోజురోజుకు పోటీ పెరుగుతుంది. అవనిగడ్డ టిడిపి ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గత ఎన్నికలలో టిడిపి టికెట్ రాకపోవడంతో జనసేన తీర్థం పుచ్చుకున్న విషయం అందరికీ తెలిసిందే. అప్పటినుండి టిడిపి ఇన్చార్జ్ స్థానం ఖాళీగా ఉండడంతో పలువురు ఆశావహులు ఆస్థానం నాకంటే నాకు అంటూ ప్రచారంలో మునిగిపోతున్నారు. కానీ పార్టీ అధిష్టాన వర్గం నేటికీ ఆ స్థానం భర్తీ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తూ వస్తుంది. ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరగనున్న మహానాడులో అవనిగడ్డ ఇన్చార్జి స్థానాన్ని భర్తీ చేస్తారని ప్రచారం జోరు అందుకుంది. దీనితో అవనిగడ్డ నియోజకవర్గంలో ఒక్కసారిగా ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. ఎవరికి ఆ స్థానం దక్కుతుందో ఎవరు సమర్ధవంతులుగా నిలుస్తారు అనేది ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు, మాజీ దివి మార్కెట్ యార్డ్ చైర్మన్, సీనియర్ వైసీపీ నాయకులు కడవకొల్లు నరసింహారావు, ఎన్నారై బొబ్బా గోవర్ధన్ తో, పాటు పలువురు ఇన్చార్జి స్థానాన్ని దక్కించుకునే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే విక్కుర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్ ఒక అడుగు ముందుకు వేసి పార్టీ అధిష్టాన వర్గాన్ని,పార్టీ పెద్దలను కలసి తనకు ఇంచార్జి స్థానాన్ని అప్పగించాలని కోరినట్లు నియోజవర్గ పార్టీ శ్రేణులలో ప్రచారం జరుగుతుంది. విక్కుర్తి శ్రీనివాసరావు కృష్ణా వరదల నుండి దివిసీమలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న వారికి తన వంతు సాయం అందిస్తూ అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజాభిమానాన్ని పొందుతున్నారు. అలాగే ఎన్ఆర్ఐ బొబ్బా గోవర్ధన్ గతం నుండి టిడిపి పార్టీలో ఉంటూ పార్టీ శ్రేణులకు దగ్గరవుతూ తన పద్ధతిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీ పెద్దలను, అధిష్టాన వర్గాన్ని కోరుతూ ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. వైసిపి సీనియర్ నాయకులు టివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు గత ఎన్నికల నుండి వైసీపీకి దూరంగా ఉంటూ పార్టీ శ్రేణులకు అందుబాటులో లేకపోవడంతో కడవకొల్లు రాజకీయ ప్రయాణంపై చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు అత్యంత సన్నిహితుడు కావడమే కాకుండా ఆయనతోపాటు ప్రతి కార్యక్రమంలో పాల్గొనే నరసింహారావు పార్టీ కార్యక్రమాలలో ఇటీవల కనిపించకపోవడంతో పలు అనుమానాలకు ఊతం(బలం) చేకూరుతుంది. నరసింహారావు వైసీపీ నుండి టీడీపీ తీర్థం పుచ్చుకునే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నరసింహారావు దివిసీమలోని 6 మండలాలలో అందరితో పరిచయాలు ఉండడమే కాకుండా ఆయన వెనుక కొంత కొంతమంది నడిచి వచ్చే అవకాశం ఉండడంతో ఆయన పేరు కూడా టిడిపి ఇన్చార్జి ఆశావహులలో ఒకరిగా వినిపిస్తుంది. ఆశావహులలో ఎవరికి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి స్థానం దక్కుతుందో, ఎవరిది పై చేయిగా నిలుస్తుందో వేచి చూద్దాం...?

మరిన్ని వివరాలు " పెన్ పవర్ " సంచికలో...

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

# వ్యాపార, వాణిజ్యవర్గాలకు అండగా కూటమిప్రభుత్వం

గత ప్రభుత్వంలో మాదిరి వేధింపులు, బెదిరింపులు, దౌర్జన్యాలు లేవు.

స్వేచ్ఛగా, నిజాయితీగా వ్యాపారం చేసుకుంటూనే ప్రజాసేవలో భాగస్వాములు కండి

ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 22:**
చిలకలూరిపేట : కూటమి ప్రభుత్వంలో వాణిజ్య, వ్యాపార వర్గాలవారు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా ప్రశాంతంగా తమ కార్యకలాపాలు సాగించుకునే స్నేహపూర్వక సత్సంబంధాలు ఉన్నాయని, గతంలో మాదిరి వేధింపులు, దౌర్జన్యాలు, బెదిరింపులకు స్థానం లేదని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన చిలకలూరిపేట నియోజకవర్గ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం అధ్యక్ష, కార్యదర్శులు, కొత్తమసు శ్రీనివాసరావు ,అరెకట్ల కోటేశ్వరరావు, కొప్పురావూరి రాధాకృష్ణ మరియు సభ్యులతో ప్రత్తిపాటి ప్రమాణం



చేయించిన అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. చిలకలూరిపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో అన్నివర్గాల వారు ఉన్నారని, కూటమిప్రభుత్వంలో వ్యాపారులకు అవసరమైన అన్ని సహాయసహకారాలు అందుతాయని ప్రత్తిపాటి తెలిపారు. వ్యాపారులు ఎలాంటి అభద్రతాభావానికి లోనుకాకుండా తమ పనులు చేసుకోవచ్చన్నారు. గతంలో నియోజకవర్గంలో వ్యాపారుల్ని, ప్రజల్ని భయపెట్టిన వారు ఇప్పుడు కనిపించకుండా పోయారని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. వ్యాపారులు కష్టపడి పనిచేసుకోవడంతో పాటు, తమ సంపాదనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు వెచ్చించాలని, వివిధ మార్గాల్లో పదిమందికి సాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రత్తిపాటి సూచించారు. రాజకీయాలు, వర్గాలకు, అభిప్రాయబేధాలకు అతీతంగా ఛాంబర్ కామర్స్ కార్యకలాపాలు కొనసాగాలని ప్రత్తిపాటి వ్యాపారులకు సూచించా రు. ప్రభుత్వం వ్యాపార, వాణిజ్యవర్గాలకు అనేక అవకాశాలు కల్పిస్తోందన్న ప్రత్తిపాటి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా వ్యాపారరంగంలో అడుగుపెట్టాలనుకునేవారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు తగిన మంచి రోడ్డు, రవాణా సౌకర్యం చిలకలూరిపేటకు ఉందని, భూమి, నీటి వసతులు మరో అనుకూలతని ప్రత్తిపాటి వ్యాపార వర్గాలకు సూచించారు. ఇప్పటికే పేరు ప్రఖ్యాతులు, అనుభవం గడించిన వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అండగా నిలిచి, వారిని ప్రోత్సహించాలని, తద్వారా ఉపాధి అవకాశాలతో పాటు, రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, వక్కలగడ్డ భాస్కర్ రావు, యేల్చూరి వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి రవి శంకర్, కనమర్లపూడి రమేష్, మురకొండ మల్లిబాబు, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి తదితరులున్నారు.

# సమాజ సేవకు దాతలు ముందుకు రావాలి

విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ -సీఎస్ఆర్ నిధులతో లబ్ధిదారులకు 150 తోపుడుబళ్లు పంపిణి

పేదలకు సహాయం చేయడం హర్షణీయం -సీఎంఆర్ఎఫ్ ఆసరాతో బాధితులకు ఊరట









**పెన్ పవర్, మే 22, అద్దంకి :**
పేదలకు సహాయం చేయడానికి సీఎస్ఆర్ నిధులతో ముందుకు రావడం హర్షణీయమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన అద్దంకిలోని కామేపల్లి కళ్యాణ మండపంలో గురువారం జరిగిన మినీ మహానాడు కార్యక్రమానికి మంత్రి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తోపుడు బళ్లను అందజేశారు. అదే విధంగా దాదాపు 100 మందికిపైగా ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. మహానాడు కార్యక్రమంలో మంత్రి రవికుమార్ మాట్లాడుతూ వివిధ రకాల అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతో మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఊరట పొందుతున్నారని తెలిపారు. సామాన్యులకు కూడా కార్పొరేట్ వైద్యం సీఎంఆర్ఎఫ్ ద్వారా సాధ్యమయ్యిందన్నారు. సమాజ సేవకు దాతలు మరింత మంది ముందుకు రావాలని అభిలషించారు. కొందరికి అన్ని సమయాలలో ప్రభుత్వ సహాయం అందకపోవచ్చని తెలిపారు. అటువంటి సమయాల్లో దాతలు చేసే సహాయం ఎంతో విలువైనదన్నారు. ఆపన్నులను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన పలు కంపెనీలు, ఎన్జీఓలు, ప్రముఖులకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సింథైట్ కంపెనీ సహకారంతో సీఎస్ఆర్ నిధులతో 112 మందికి, గ్రీన్ కో గ్రూప్ సహకారంతో మరో 38 మందికి తోపుడు బళ్లు అందించామన్నారు. మిగిలిన వారికి కూడా వచ్చే నెలలో అందిస్తామని వెల్లడించారు. అదే విధంగా దాతల సహాయంతో ఇప్పటికే వికలాంగులకు 40 మూడు చక్రాల మోటారు వాహనాలు అందించామని తెలిపారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశామని తెలిపారు. జూన్, జులై నెలలో మరో 100 మందికి పైగా విద్యార్థినులకు సైకిళ్లను ఉచితంగా అందించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

**చిరు వ్యాపారులుగౌరవంగా బతికేందుకు ...:** దాతల సహాయంతో తోపుడు బళ్లు, మూడు చక్రాల మోటారు వాహనాలు వంటి సహాయం పొందిన పలువురు పేదలకు ఆర్థిక చేయూత లభించినట్లవుతుందని మంత్రి గొట్టిపాటి అభిప్రాయం వ్యక్తం చేశారు. వారంతా తమ కాళ్లపై తామే నిలబడి సమాజంలో ఇతరులతో సమానంగా గౌరవంగా బతికే అవకాశం లభిస్తుందని తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో పేదలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన సింథైట్, గ్రీన్ కో గ్రూప్ ప్రతినిధులను మంత్రి గొట్టిపాటి ప్రత్యేకంగా అభినందించారు. బాపట్ల, రేపల్లె ప్రాంతాల్లో తుపాను సమయాల్లో సుమారు 1.20 కోట్లతో 300 కుటుంబాలకు బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసరాలను సింథైట్ కంపెనీ సమకూర్చిందని చెప్పారు. అదే విధంగా కమ్యూనిటీ హాళ్లు, బస్ షెల్టర్ లనూ వివిధ కంపెనీల సహకారంతో సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యుత్ శాఖ పరంగానూ పేదలను ఆదుకోవడానికి సీఎస్ఆర్ నిధులను వినియోగిస్తున్నట్లు గొట్టిపాటి తెలిపారు. 5 కోట్ల విద్యుత్ శాఖ సీఎస్ఆర్ నిధులతో నియోజకవర్గ పరిధిలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాన్ని చేపట్టామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీ కృష్ణ ప్రసాద్, టిడిపి నాయకులు నాగినేని రామకృష్ణ, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్, మాజీ జెడ్పీటిసి చింతా రామారావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులపై కలెక్టర్ మురళి ఫైర్

చెత్తేరు, ప్లాస్టిక్ కవర్‌లు, చెత్తదారులపై యుద్ధమే







**పెన్ పవర్ బ్యూరో, బాపట్ల: మే 22**
జిల్లాలో అధికారుల పనితీరుపై కలెక్టర్ వెంకట మురళి ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులు ప్రజలకు భద్రతగా, పరిశుభ్రంగా వాతావరణం కల్పించే దిశగా పనిచేయాలని సూచించారు. "ఈ రోజు నుంచి నెల రోజుల గడువు. జూన్ 22నుండి జిల్లా పర్యటనలు ప్రారంభిస్తాను. అప్పటివరకు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, ప్లాస్టిక్ వాడకంపై చేపడుతున్న చర్యలు కనిపించాలి. లేదంటే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు" అని ఆయన హెచ్చరించారు. చెత్తను రోడ్ల పక్కన వేసే ధోరణి సహించబోమని, ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు వస్తున్నాయని పేర్కొంటూ, ప్రజల్లో ఈ విషయంలో అవగాహన పెంచాలని అధికారులను కోరారు. పట్టణాలే కాక గ్రామ, పంచాయతీల్లో కూడా పరిశుభ్రత తప్పనిసరిగా ఉండాలని, ప్రజలకు నాణ్యమైన మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మాస్టర్ మైండ్ ను ఎలా పట్టుకున్నారంటే సిక్కోలు నుంచి జాతీయ స్థాయి వరకు

**హైదరాబాద్ పెన్ పవర్:** :మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించారు. ఈ మేరకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఎక్స్ ఖాతాలో ధృవీకరించారు. దీంతో మావోయిస్టులకు భారీగా ఎదురు దెబ్బ తగిలిన్లయింది. గత కొన్ని నెలలుగా మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భద్రతాదళాలతో పాటు స్థానిక పోలీసులు సంయుక్తంగా కలిసి నిర్వహించిన అనేక ఎన్ కౌంటర్లలో గత మూడు నెలల్లోనే మూడు వందల మంది వరకూ మావోయిస్టులు హతమయ్యారు. అగ్రనేతలు అందరూ వరసగా మృతి చెందడంతో మావోయిస్టులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. 2026 నాటికి మావోయిస్టులను సమూలంగా ఏరివేస్తామన్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. అందులో భాగంగానే ఛత్తీస్ గఢ్ ప్రాంతంలో మకాం వేసిన మావోయిస్టులపై గత కొన్ని నెలలుగా భద్రతాదళాలు విరుచుకుపడుతున్నాయి. మావోయిస్టులకు అన్ని రకాలుగా సాయం చేస్తున్న గిరిజనులను మచ్చిక చేసుకుని వారి ఆనుపానులను పసిగట్టి ఆ ప్రాంతంలోకి వెళ్లి మరీ ఎన్ కౌంటర్ చేసేస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా కూడా మావోయిస్టులను ఏరివేస్తున్నారు. గత మూడు నెలల్లో మావోయిస్టులు ఇంత పెద్ద సంఖ్యలో చనిపోవడం అంటే పక్కా ప్లాన్ తో ప్రభుత్వం ముందుగానే సమాచారం అందుకుని ఖుదను చూసి మాటు వేసి వారిపై దాడులకు దిగడంతో మావోయిస్టుల ఎటూ తప్పించుకోలేకపోతున్నారు. వేసవి కాలం కావడంతో నీటి సమస్య, వ్యాధుల సమస్యతో పట్టణ ప్రాంతాలకు, సమీపంలోని గిరిజన ప్రాంతాలకు వచ్చే అవకాశముందని భావించిన భద్రతాదళాలు సమస్త సమాచారాన్ని సేకరించి వారిని అంతం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో భద్రతాదళాలు ఈ ఆపరేషన్ కొనసాగిస్తూ మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు.మావోయిస్టుల్లో మాస్టర్ మైండ్ గా పేరున్న నంబాల కేశవరావు కూడా ఈ ఎన్ కౌంటర్ లో మరణించడంతో మావోయిస్టులు దాదాపు అంతమయిందన్న అభిప్రాయంలో ప్రభుత్వం ఉంది. నంబాల శంకరరావు స్కెచ్ వేస్తే ఇక తిరుగుండదు. అనేక కేసుల్లో ఆయన సూత్రధారి. పాత్రధారి. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు కూడా ఉందంటే ఏ స్థాయి నేత అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2010 సంవత్సరంలో బస్తర్ లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతిలోనూ నంబాల కేశవరావుదే కీలకపాత్ర. మావోయిస్టు అగ్రనేత గణపతి రాజీనామాతో 2018 పార్టీకి సుప్రీం కమాండర్ గా బాధ్యతలు చేపట్టిన నంబాల కేశవరావు పార్టీలో అంచెలంచెలంచెలుగా ఎదిగారు. గెరిల్లా వ్యూహాలు రచించడం, ఐఈడీలు పేల్చడంలో నంబాల కేశవరావు దిట్ట. వరంగల్ ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చేసిన నంబాల కేశవరావు ఎంటెక్ చేస్తున్న సమయంలో నక్సలిజానికి ఆకర్షితుయ్యాడు. 1983 నుంచి ఆయన అదృశ్య జీవితం గడుపుతున్నాడు.ఇరవై మంది మావోల మృతి అనేక కేసుల్లో... 1955లో శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేటలో కేశవరావు జన్మించారు. 1970ల నుంచే నక్సలైట్ ఉద్యమంలో చురుగ్గా ఉన్న కేశవరావు 1980లో ఒకసారి అరెస్ట్ అయిన నంబాల కేశవరావు 1987లో బస్తర్ అడవుల్లో కేశవరావు ఎల్టీటీఈ నుంచి శిక్షణ పొందారు. అంబుష్ టాక్టిక్స్, జిలెటిన్ హ్యాండ్లింగ్‌లో కేశవరావుకు శిక్షణ ఇచ్చారు. 1992లో పీపుల్స్ వార్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన కేశవరావు 2018లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్ కావడం ఇదే తొలిసారి. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమును హతమార్చిన కేసులో కూడా నంబాల కేశవరావు స్కెచ్ వేశాడంటారు. చంద్రబాబు పై అలిపిరి లో దాడి కేసులోనూ ఆయన హస్తం ఉంది. నంబాల కేశవరావు మృతితో మావోయిస్టు ఉద్యమానికి భారీగా ఎదురుదెబ్బ తగిలింది.

**మోడీ ప్రశంస**

ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మావోయిస్టులపై అతిపెద్ద విజయంగా ఆయన అన్నారు. దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఆపరేషన్ మావోయిస్టు కార్యక్రమం చేపట్టినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మావోయిజం మూలాలను చెరిపేస్తున్నామన్నప్రధాని మోదీ శాంతి భద్రతల కోసం మావోయిస్టులను అంతంచేస్తామని చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో... కాగా ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో ఈరోజు ఇరవై ఏడు మంది మావోయిస్టులు మరణించడంపై ఆయన స్పందించారు. భద్రతాదళాల విజయం చూసి గర్వంగా ఉందన్న మోదీ, మావోయిజాన్ని తుదముట్టించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అడవుల్లో ఉంటూ అభివృద్ధికి అడ్డంపడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మోదీ అన్నారు. మావోయిస్టుల అగ్రనేతలు కూడా మరణించడంతో మావోలకు ఇది ఎదురుదెబ్బగా మోదీ అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఎక్స్ లో మోడీ పోస్టు చేశారు.

# వైసీపీ నుంచి మరో ఎంపీ జంప్



**హైదరాబాద్ పెన్ పవర్:**
వైసీపీకి కష్టాలు అన్నీ ఒక్క మారు చుట్టుముడుతున్నాయి. అవి చూస్తే సినిమా కష్టాలు కావు, పొలిటికల్ రీల్ కష్టాలు, తాము అధికారంలోకి వస్తే అందరికీ సినిమా చూపిస్తామని వైసీపీ అధినాయకత్వం అనుకోవచ్చు కానీ చేతిలో నాలుగేళ్ల పాటు అధికారం ఉన్న టీడీపీ కూటమి ఈ చాన్స్ ఎందుకు వదులుకుంటుంది. తప్పకుండా వైసీపీకి సినిమా చూపించేస్తోంది. ఇదిలా ఉంటే ఈసారి మహానాడు జగన్ సొంత ఇలాకా కడపలో ఏర్పాటు చేస్తున్నారు మరి అక్కడ మహానాడు అంటే ఆ వ్యూహం ఆ లెక్కలూ వేరే లెవెల్ లో ఉండాలి కదా. పైగా వైసీపీ కూసాలు కదిలిపోవాలి కదా. అది ఎలా జరుగుతుంది అంటే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి బిగ్ షాట్స్ ని టీడీపీలోకి తీసుకుని వచ్చినపుడే అంటున్నారు ఆ విధంగా భారీ స్కెచ్ గీసి మరీ వైసీపీని దెబ్బ కొట్టే పనిలో టీడీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. దాంతో మహానాడులో ఎవరూ ఊహించని విధంగా పెద్ద నాయకులే సైకిలెక్కుతారు అని అంటున్నారు. ఆ విధంగా చేరే వారిలో రాజ్యసభకు చెందిన ఒక ఎంపీ కూడా ఉంటారని అంటున్నారు. మరి ఆయన ఎవరు అన్నదే ఇక్కడ చర్చగా ఉంది వైసీపీకి 2024లో అధికారం కోల్పోయేనాటికి 11 మంది ఎంపీలు రాజ్యసభలో ఉన్నారు. అందులో నలుగురు ఇప్పటికే పార్టీని వీడిపోయారు. ఇక మిగిలిన వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరజన్ రెడ్డి, మేడా రఘునాథరెడ్డి, ఆళ్ల అయోధ్యా రామిరెడ్డి, పరిమళ్ నత్వనీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారు. ఇందులో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ పదవీ కాలం వచ్చే ఏడాది జూన్ తో ముగుస్తోంది. సో వారు పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికలు వచ్చినా ఆరు నెలల మించి కొత్త వారికి పదవి ఉండదు, సో వారి జోలికి ఎవరూ వెళ్ళరు, వారు కూడా ఈ సమయంలో రారు అని అంటున్నారు. అంటే మరో నలుగురు విషయంలోనే చర్చలు మళ్ళుతున్నాయి. ఆ నలుగురిలో వైవీ సుబ్బారెడ్డి జగన్ సొంత బాబాయ్,ఆయన్ని పక్కన పెడితే నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితుడు, సొంత లాయర్, ఇక ఆయనను కూడా కాదు అనుకుంటే ఇద్దరు పేర్ల మధ్యనే రాజకీయ చర్చ అంతా సాగుతోంది. ఆ ఇద్దరే గొల్ల బాబూరావు, మేడ మల్లికార్జున రెడ్డి. ఇందులో ఒకరు ఉత్తరాంధ్రా వాసి, విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, రెండవవారు కడప జిల్లాకు చెందిన మేడ రఘునాథరెడ్డి. 2030 ఏప్రిల్ 1 వరకూ ఉంది. అంటే కచ్చితంగా అయిదేళ్ళ పాటు పదవి ఉంది అన్న మాట. సో ఈ ఇద్దరి విషయంలోనే రాజకీయంగా అంతా చర్చిస్తున్నారు. గొల్ల బాబూరావు పేరు ఆ మధ్య వినిపించినా తనకు రాజకీయ జన్మ ఇచ్చిన వైఎస్సార్ కుటుంబాన్ని వీడేది లేదని చెప్పారు. మేడా మల్లికార్జున రెడ్డి కూడా గతంలోనే పార్టీని వీడను అని గట్టిగా చెప్పారు కానీ ఇది రాజకీయం కాబట్టి ఏమైనా జరగవచ్చు. అయితే వైసీపీ నుంచి బయటకు వస్తే తాము రాజీనామా చేసిన ఎంపీ సీటు తిరిగి తమకే ఇవ్వాలని ఒక కండిషన్ మీద మాత్రమే ఎవరు పదవి వదులుకున్నా చెబుతున్నారు అని అంటున్నారు. అంటే తాము పార్టీ మారుతాము కానీ ఎంపీ సీటు మళ్ళీ మాకే ఇవ్వాలని వారు కోరుతున్నారు.మరి ఆ షరతుని అటు టీడీపీ కానీ బీజేపీ కానీ అంగీకరిస్తే ఆయా పార్టీల తరఫున వీరు తిరిగి రాజ్యసభకు వెళ్ళే చాన్స్ ఉంది అంటున్నారు ఇప్పటికి అయితే టీడీపీ అధినాయకత్వం నుంచి ఒక హామీ తీసుకునే సదరు ఎంపీ వైసీపీని వీడడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. సో మహానాడులో వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చేలా రాజ్యసభ ఎంపీ ఒకరు సైకిలెక్కుతారని దీనిని సంబంధించిన లాంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని అంటున్నారు. సో ఎవరా ఎంపీ ఏమా కథ అంటే మహానాడు వరకూ ఆగాల్సిందే అంటున్నారు.

# కుంకీ ఏనుగుల రాక

**రెండు దశాబ్దాల సమస్యకు పరిష్కారం**

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఆపరేషన్ కుంకీ ఏనుగులు పూర్తైంది. అడవి ఏనుగుల దాడులతో ఇబ్బందులు పడుతున్న ఏపీ రైతులకు ఇక ఊరట లభించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ఫలించి.. కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. బెంగళూరులోని విధానసౌదలో జరిగిన కార్యక్రమంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పగించింది. వాస్తవానికి ఆరు కుంకీ ఏనుగులను అప్పగించాల్సి ఉన్నప్పటికీ.. రెండు ఏనుగుల ఆరోగ్య కారణాల రీత్యా తొలి విడతగా నాలుగు కుంకీ ఏనుగులను అప్పగించారు. మరో విడతలో మరో రెండు కుంకీ ఏనుగులను అప్పగించనున్నారు.కర్ణాటక ప్రభుత్వం దేవా, కృష్ణ, అభిమన్యు, మహేంద్ర అనే నాలుగు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించింది. వీటిని పలమనేరులోని ఎలిఫెంట్ హబ్‌కు తరలిస్తారు. కర్ణాటకకు చెందిన మావటీలు రెండు నెలలపాటు కుంకీ ఏనుగులతో ఉండి ఆంధ్రప్రదేశ్ మావటీలకు వాటి సంరక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.కుంకీ అనేది పర్షియన్ పదం నుంచి వచ్చింది. కుమక్ అనే పర్షియన్ పదం నుంచి కుంకీ ఉద్భవించింది. కుమక్ అంటే పర్షియన్‌లో సాయం అని అర్థం. బెంగాల్ నుంచి తమిళనాడు వరకూ ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలలో కుంకీ ఏనుగుల వినియోగం ఎక్కువ.ఏపీలోని సరిహద్దు ప్రాంతాల్లో గజరాజుల సంచారం ఎక్కువ. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు వంటి జిల్లాలలో ఏనుగుల సంచారం అధికం. అడవి ఏనుగులు గుంపులు గుంపులుగా అడవిలో నుంచి వచ్చి పంట పొలాలపై పడి నష్టం కలిగించే ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి కొన్ని సందర్భాల్లో ఊర్లల్లోకి కూడా ప్రవేశించి దాడులు చేస్తున్న ఘటనలు అప్పుడప్పుడూ చోటుచేసుకుంటున్నాయి. గడిచిన 20 ఏళ్లుగా ఈ సమస్య ఏపీ సరిహద్దు ప్రాంతాల వాసులను వేధిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కుంకీ ఏనుగులను ఏపీకి అప్పగించేలా కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఈ చర్చలు ఫలించి కుంకీ ఏనుగులు ఏపీకి వస్తున్నాయి.అడవి ఏనుగులను అడ్డుకుని, తరిమికొట్టేలా కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఎక్కడైనా అడవి ఏనుగుల గుంపు దాడికి దిగితే.. కుంకీ ఏనుగులను అక్కడ రంగంలోకి దింపుతారు. ఏనుగుల గుంపును అడ్డుకోవటంలో, వాటిని తరిమికొట్టడంలో కుంకీ ఏనుగులకు ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తారు. అలాగే గాయపడిన, లేదా అడవిలో ఎక్కడైనా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికి కూడా కుంకీ ఏనుగులను ఉపయోగిస్తారు.

**మగ ఏనుగులనే కుంకీలుగా ఎందుకు?**

కుంకీ ఏనుగులుగా సాధారణంగా మగవాటినే ఎంపిక చేస్తారు. మగ ఏనుగులు మాత్రమే అడవిలో ఒంటరిగా తిరుగుతుంటాయి. అలాగే కుంకీ ఏనుగులుగా వ్యవహరించాలంటే బలంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి. భారీ వస్తువులను మోసే పనులకు, అటవీ ప్రాంతాలలో రవాణాకు వీటిని ఉపయోగిస్తారు. దీంతో బలంగా ఉండే మగ ఏనుగులను మాత్రమే చిన్నప్పుడే కుంకీ ఏనుగులుగా ఎంపిక చేసి.. కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత మాత్రమే కుంకీ ఏనుగులుగా ఆపరేషన్ల కోసం ఉపయోగిస్తారు. మదపుటేనుగులను అడ్డుకుని అడవిలోకి తరిమికొట్టేందుకు వీటిని ప్రత్యేక శిక్షణ ఇస్తారు.మనుషుల ఆదేశాలను కచ్చితంగా పాటించేలా కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. మాహుత్ (ఏనుగు సంరక్షకుడు) ఇచ్చే ఆదేశాలను అర్థం చేసుకుని ఈ కుంకీ ఏనుగులు పనిచేస్తాయి. ఈ ఏనుగులు మనుషులతో సన్నిహితంగా ఉంటాయి. అలాగే ఇతర ఏనుగులతో కూడా సామరస్యంగా కలిసిపోతాయి. సాధారణంగా ఆసియా ఏనుగులను కుంకీ ఏనుగులుగా ఎంపిక చేస్తుంటారు. అయితే మగ ఏనుగులు "మస్త్" అనే హార్మోనల్ దశలోకి వెళ్లినప్పుడు చాలా ఆక్రోశంగా మారతాయి. ఈ సమయంలో అవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఈ సమయంలో వాటికి శిక్షణతోపాటు నిగ్రహించడానికి అనుభవజ్ఞులైన మహత్‌లు అవసరమవుతారు

# ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం టీచర్ పోస్టులు



**హైదరాబాద్ పెన్ పవర్:** పాఠశాల విద్యా శాఖకు సంబంధించి 2,260 టీచర్ పోస్టుల కల్పనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. నెం. 132/2016 లో భారత సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు జారీచేసిన ఉత్తర్వులకు అనుగుణంగా 1136 SGTs, 1124 పాఠశాల సహాయకుల పోస్టులు మొత్తం 2,260 ఖాళీగా ఉన్న అదనపు పోస్టులుగా మార్చుతూ ఏప్రిల్ 15న పాఠశాల విద్యా శాఖ జారీ చేసిన G.O.Ms. నెం. 13 ను దృవీకరించేందుకు చేసిన ప్రతిపాదనకు ఏపీ మంత్రి మండలి ఆమోదం తెలిపింది.


ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్యావకాశాలను పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల కోసం 2,260 కొత్త పోస్టుల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మేధోపరమైన వైకల్యాలు, ప్రత్యేక అభ్యాస వైకల్యాలు వంటి పరిస్థితులు ఉన్న వ్యక్తులకు తగిన విద్యాపరమైన మద్దతును అందించడమే దీని లక్ష్యమని మంత్రి మండలి భావించింది. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడంలో, విద్యా వ్యవస్థలో సమానత్వాన్ని ప్రోత్సహించడంలో ఇది కీలకమైన దశ.ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో 245 పోస్టుల కల్పనకు న్యాయ శాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. జిల్లా జడ్జి కేడర్లో రిజిస్ట్రార్ (జ్యుడీషియల్. II), రిజిస్ట్రార్ (ఇన్ఫ్రాస్ట్రక్చర్), ఎడిటర్, జాయింట్ రిజిస్ట్రార్లు, డిప్యూటీ రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, సెక్షన్ ఆఫీసర్లు, కోర్ట్ ఆఫీసర్లు, స్క్రూటినీ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేయనున్నారువాటితో పాటు అకౌంట్స్ ఆఫీసర్, డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్/ట్రాన్స్‌లేటర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్, అప్పల్ డివిజన్ స్టెనో, అసిస్టెంట్లు, ఎగ్జామినర్లు, టైపిస్టులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కాపియర్ మెషిన్ ఆపరేటర్లు, సీనియర్ సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్లు, ప్రాజెక్ట్ లీడర్/ప్రాజెక్ట్ హెడ్, మాడ్యూల్ లీడర్లు/ యూజర్ ఇంటర్ఫే (UI) వెబ్ డిజైనర్ల అదనపు పోస్టులకు అనుమతిని మంజూరు చేయాలని ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో రెండు నలభై ఐదు (245) పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# కొణతాల, మండలి మౌనమేలా...

**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. కానీ ఇందులో నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మినహాయించిఎవరూ పెద్దగా యాక్టివ్ గా లేరు. కూటమి ప్రభుత్వంపై వస్తున్న విమర్శలకు గాని, విపక్షాలు చేస్తున్న ప్రచారంపై కానీ వీరు ఎవరూ స్పందించడం లేదు. మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు వచ్చినప్పటికీ పవన్ కల్యాణ్ తో సమావేశమై వెళ్లిపోతున్నారు. అంతే తప్ప తమ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి పనుల గురించి కూడా వారు వివరించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఏదైనా ఉంటే నాదెండ్లమనోహర్, కందుల దుర్గేశ్ మాత్రమే రెస్పాండ్ అవుతున్నారు.. ఎన్నికల ముందే తెలుస్తుందా? సీనియర్ నేతగా... పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా లేనట్లే కనిపిస్తున్నారు. జనసేనకు చెందిన ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలల్లో సీనియర్ నేతలు కూడా ఉన్నారు. మండలి బుద్ధప్రసాద్ అందులో ఒకరు. 2024 ఎన్నికలకు ముందు చివరి క్షణంలో పార్టీలో చేరి జనసేన టిక్కెట్ ను మండలి బుద్ధప్రసాద్ తెచ్చుకోగలిగారు. అవనిగడ్డ జనసేనలో కొంత అప్పట్లో వ్యతిరేకత వ్యక్తమయినా పెద్దమనిషి కావడం, వివాదాలకు దూరంగా ఉండే మండలి బుద్ధ ప్రసాద్ ను అభ్యర్థిగా ఎంపిక చేశారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేయడమే కాకుండా రాజకీయంగా అనుభవమున్న నేతగా ఆయన గుర్తింపు పొందారు. మిగిలిన వారు కొత్తగా ఎంపికయినా మండలి బుద్ధ ప్రసాద్ లాంటి వాళ్లు మౌనంగా ఎందుకుంటున్నారన్నది జనసైనికులను వేధిస్తున్న ప్రశ్న. ఇక మరో సీనియర్ నేత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. ఈయన కూడా సీనియర్ నేత. మాజీ మంత్రిగా కాంగ్రెస్ లో పనిచేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న కొణతాల రామకృష్ణ తర్వాత వైసీపీలో చేరడం తర్వాత జగన్ తో విభేదాలు తలెత్తి బయటకు రావడం జరిగింది. దాదాపు కొన్నేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న కొణతాల రామకృష్ణకు అన్ని సబ్జెక్టులపై అవగాహన ఉంది. 2024 ఎన్నికలకు ముందు ఆయన జనసేనలో చేరారు. ఆ టిక్కెట్ ను నాగబాబుకు అనుకున్నా చివరి నిమిషంలో పవన్ కల్యాణ్ కొణతాలకు కేటాయించారు. గెలిచినా కొణతాలకు సీనియర్ కోటాలో మాత్రం మంత్రి పదవి దక్కలేదు. అయితే ఇప్పుడు మండలి బుద్ధప్రసాద్, కొణతాల రామకృష్ణ ఇద్దరూ మౌనంగా ఉండటమే పార్టీలో చర్చనీయాంశమైంది. అసలు వీళ్లిద్దరికీ ఏమైందన్న అభిప్రాయం జనసైనికుల్లో కలుగుతుంది. సీనియర్ నేతలు, అనుభవమున్న లీడర్లు అయినా పవన్ కల్యాణ్ కు అన్ని విషయాల్లో చేదోడు, వాదోడుగా ఉండాల్సిన సమయంలో ఎందుకు దూరం పాటిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. రాష్ట్ర స్థాయి నేతలు వారి నియోజకవర్గాలకే పరిమితమయ్యారు. వారంతట వారే దూరమయ్యారా? లేక పవన్ కల్యాణ్ దూరం పెట్టారా? అన్న చర్చ కూడా పార్టీలో జరుగుతుంది. సబ్జెక్ట్ లపై కమాండ్ ఉన్న ఇద్దరు నేతలు కామ్ గా ఉండటం పార్టీకి మంచిది కాదని పలువురు జనసేన నాయకులే సూచిస్తున్నారు. మరి ఇందులో నిజానిజాలు ఏంటన్నది వారే చెప్పాల్సి ఉంది.


# పసుపు దండు ప్రక్షాళన...


**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీలో భారీగా ప్రక్షాళన మొదల కానుంది. మహానాడు సందర్భంగా నారా లోకేశ్ కు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలో పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చనున్నారు. గతంలో ఉన్న వారిని కొందరిని కొనసాగించడంతో పాటు కొత్త వారిని పార్టీ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ పదవీ బాధ్యతలను చేపట్టనున్న సమయంలో ఆయన అనుకూలమైన టీంను చంద్రబాబు సెట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తొలి నుంచి పార్టీలో ఉన్నవారితో పాటుగా సీనియర్ నేతలను కూడా పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మాత్రమే పరిమితం చేయనున్నారని తెలిసింది. పాదయాత్ర సందర్భంగా ... నారా లోకేశ్ 2024 కు ముందు రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సక్సెస్ కావడానికి యువనేతలే కీలకంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జనసమీకరణ దగ్గర నుంచి పాదయాత్ర తమ నియోజకవర్గంలోకి వచ్చినప్పుడు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు సంబంధించిన ఏర్పాట్లను కూడా కొందరు యువనేతలు మాత్రమే పర్యవేక్షించారు. లోకేశ్ టీంతో టచ్ లో ఉండి తమ నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు సభలు, సమావేశాలు, వివిధ వర్గాలతో చర్చలు వంటివి సక్సెస్ చేయడంలో యువ నేతలే కీలక భూమిక పోషించారు. లోకేశ్ తన పాదయాత్ర డెయిరీలో వారి పేర్లను కూడా నియోజకవర్గాల వారీగా నమోదు చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే అందులో కొందరికి నామినేటెడ్ పోస్టులు దక్కగా, మరికొందరికి పార్టీలో కీలక పదవులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యువతతో పాటు సామాజికవర్గాలు, ప్రాంతాల వారీగా కూడా ఎంపిక చేసిన నేతలకు పదవులు ఇచ్చి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఉన్న వారికి సయితం ఈ సారి పార్టీలో కీలక పదవులు వరించనున్నాయని చెబుతున్నారు. లోకేశ్ టీం వచ్చే ఎన్నికలకు సిద్ధమయ్యేలా ఈ కూర్పును చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీకి చెందిన అన్ని విభాగాలను కూడా ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. పార్టీ అనుబంధ విభాగాలైన విద్యార్థి, యువజన, మహిళ వంటి వాటికి కూడా కొత్త వారిని నియమించే అవకాశాలున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నియమించే కార్యవర్గం ఎన్నికల వరకూ కొనసాగుతుందని, వారి నుంచి ఫీల్డ్ లెవెల్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం తో పాటు పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలను నారా లోకేశ్ చేపట్టనున్నారని అంటున్నారు. పార్టీ మొత్తాన్ని లోకేశ్ చేతుల్లో ఉంచి తాను పాలనపరమైన విషయాలను చూసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా కసరత్తులు చేస్తున్నారని తెలిసింది. సీనియర్లను తొలగించడంతో పాటు కొత్తముఖాలకు చోటు కల్పించి పార్టీ పటిష్టతకు బాటలు వేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచనగా ఉంది.










On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com